


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



చంద్రబాబు 100 రోజుల పాలనలో

**ప్రాజెక్టులు కళకళ**

సాగునీటి వ్యవస్థను భ్రష్టు పట్టించిన జగన్: రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి


11

సచివాలయాల్లో

**రిజిస్ట్రేషన్లు నిలిపివేత**

4

# జగన్ వెళ్లలేదంతే..!



'జగన్‌ను సూటిగా ఒకటే ప్రశ్నిస్తున్నా. తిరుమలకు రావొద్దంటూ ప్రభుత్వం అడ్డుకున్నట్లు ప్రచారం చేస్తున్నావ్. నోటీసులిచ్చారని చెప్తున్నావ్. నోటీసులు చూపించగలవా?' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నిలదీశారు. ఏ మతానికి చెందినవారైనా తిరుమలకు స్వేచ్ఛగా వెళ్ళొచ్చని అంటూనే.. అన్యమతస్తులు డిక్లరేషన్ ఇవ్వాలన్న తిరుమల ఆచార నియమాన్ని అందరూ పాటించి తీరాలన్నారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా సాంప్రదా యాన్ని ఉల్లంఘించి ఆలయంలోకి చొరబడతాననడం సిగ్గుచేటుగా అభివర్ణించారు. 'మతసామరస్యం పాటిస్తానని చెప్పుకునే నువ్వు.. ఆలయ సంప్రదాయాన్ని పాటించకుండా చొరబడతాననడం దేనికి సంకేతం?' అని నిలదీశారు. 'జగన్‌ను తిరుమలకు రావొద్దని ఎవ్వరూ చెప్పలేదు. అలా ప్రచారం చేయడం అతని సహజ నైజం. డిక్లరేషన్ ఇవ్వక తప్పదన్న పరిస్థితిలో కార్యక్రమం రద్దు చేసుకుని.. అబద్ధాల సాకులు చెప్తున్నాడు. జగన్ తప్పులు చేస్తుంటే.. మేం సమర్థించాలా? అప్పుడు.. దేవుడు మమ్మల్ని క్షమిస్తాడా?' అని ప్రశ్నించారు. భక్తుల మనోభావాలు దెబ్బతీయడం సబబు కాదంటూనే.. అబద్ధాలు, అర్థంలేని వాదనలు జగన్ మానాలని హితవు పలికారు. మతసామరస్య పరిరక్షణకు త్వరలోనే కొత్త చట్టం తేనున్నామని స్పష్టం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. జగన్ అసత్య ప్రచారాలతో అనైతిక రాజకీయాలకు తెరలేపడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు.

- వివరాలు 2 లో..

- దాన్ని వక్రీకరించి.. సాకులు చెప్తున్నాడు
- తిరుమలకు రావొద్దని ఎవ్వరూ చెప్పలేదు
- అలా ప్రచారం చేయడం అతని సహజ నైజం
- డిక్లరేషన్ ఇవ్వడం అతనికి ఇష్టం లేదు..
- ముసుగు తీయలేక రాద్ధాంతం చేస్తున్నాడు
- భక్తులెవ్వరికైనా.. తిరుమలకు వెళ్లే స్వేచ్ఛ ఉంది
- అలాంటివాళ్లు.. సాంప్రదాయాన్ని పాటిస్తారు..
- చర్చిలోనైనా.. మసీదులకైనా.. అదే విధానం
- జగన్ తప్పులు చేస్తుంటే.. మేం సమర్థించాలా?
- అప్పుడు.. దేవుడు మమ్మల్ని క్షమిస్తాడా?
- భక్తుల మనోభావాలు దెబ్బతీయడం సబబు కాదు
- అబద్ధాలు, అర్థంలేని వాదనలు జగన్ మానాలి
- మతసామరస్య పరిరక్షణకు త్వరలో కొత్త చట్టం
- స్పష్టం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- జగన్ అబద్ధాల ప్రచారాలపై తీవ్ర ధ్వజం

## టూరిజానికి పరిశ్రమ హోదా

- పర్యాటక రంగానికి పూర్వ వైభవం తెస్తాం
- బీచ్ ఫెస్టివల్స్‌తో బీచ్ టూరిజం అభివృద్ధి
- ప్రకాశం బ్యారేజీ వద్ద సీ ప్లేన్ ఏర్పాటు
- శ్రీశైలం తదితర ప్రాంతాలకు ట్రిప్పులు..
- 20 శాతం ఉద్యోగాల కల్పనకు యోచన
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడి
- అట్టహాసంగా వరల్డ్ టూరిజం డే నిర్వహణ

3




## పునరుత్పాదక శక్తివైపు ఏపీ పరుగు

- ఏపీ జెన్కో - ఎన్‌హెచ్‌పీసీల మధ్య కీలక ఒప్పందం
- సీఎం సమక్షంలో సంతకాలు చేసుకున్న ప్రతినిధులు
- భవిష్యత్ భద్రతకు ఇదొక మైలురాయి: చంద్రబాబు



4

## పండుగలా గ్రామాల్లో అభివృద్ధి పనులు



- అక్టోబర్ 14 నుంచి 20 వరకూ ప్రతి పల్లెలో పనులకు శ్రీకారం చుట్టాలి
- 15వ ఆర్థిక సంఘం, ఉపాధి హామీ పథకం నిధులు సద్వినియోగం కావాలి
- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారుల సమీక్షలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

10

## సర్పంచ్ కొడుకు వందెకరాలు కబ్జా చేశాడు

- పెద్దారవీడుకు చెందిన బాధితుల ఫిర్యాదు
- భూములను విడిపించాలని వినతిపత్రం
- అర్జీలు స్వీకరించిన మంత్రి అచ్చెన్నాయుడు

9



# మరింత మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలలు

- కనీస మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించాలి
- శ్రీకాకుళంలో మున్సిపల్ ఎలిమెంటరీ పాఠశాల పనితీరు బాగుంది
- అందరం కలసికట్టుగా పనిచేసి సర్కారు స్కూళ్లను బలోపేతం చేద్దాం
- అమరావతిలో అత్యాధునిక సౌకర్యాలతో వరల్డ్ క్లాస్ సెంట్రల్ లైబ్రరీ
- నవంబర్ 14న మెగా పేరెంట్స్- టీచర్స్ మీటింగ్‌లు
- నవంబర్ 11న నేషనల్ ఎడ్యుకేషన్ డే ఘనంగా నిర్వహించాలి
- అక్టోబర్ 3 నుండి దసరా సెలవులు
- పాఠశాల విద్య ఉన్నతాధికారులతో సమీక్షలో మంత్రి లోకేష్

5



## కుమార్తె వైద్యవిద్యకు ఇంటిపై రుణం పొందేందుకు సాయం చేయండి

- తనఖా రిజిస్ట్రేషన్ అంటూ మోసంతో జీపీఏ, సేల్ డీడ్ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు
- మంత్రి నారా లోకేష్ 36వ రోజు "ప్రజాదర్బార్"కు వినతులు
- అడిగిన వెంటనే స్పందించి దివ్యాంగుడికి వీల్ చైర్ అందించిన మంత్రి లోకేష్



- వివరాలు 6 లో..

## సాగునీటి సంఘాల ఎన్నికలకు సిద్ధం

నవంబర్ తొలి వారంలోగా పూర్తి: మంత్రి నిమ్మల

5

## భవిష్యత్ పర్యాటకానిదే

- రూ.1,000 కోట్లతో రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధి
- మెగా టూరిజం హబ్‌గా అమరావతి
- మంత్రి కందుల దుర్గేష్

11


## ఇంటర్ విద్య ప్రక్షాళన

- వచ్చే ఏడాది నుంచి మొదటి సంవత్సరంలో ఎన్‌సీఈఆర్టీ బుక్స్
- ప్రశ్నాపత్రంలోనూ మార్పులు
- పోటీ పరీక్షల కోసం విద్యార్థులకు సామర్థ్య పరీక్షలు
- ఇంటర్మీడియట్ విద్యపై సమీక్షలో మంత్రి నారా లోకేష్

5

# జగన్ వెళ్లలేదంతే..!

- దాన్ని వక్రీకరించి.. సాకులు చెప్తున్నాడు
- తిరుమలకు రావొద్దని ఎవ్వరూ చెప్పలేదు
- అలా ప్రచారం చేయడం అతని సహజ నైజం
- డిక్లరేషన్ ఇవ్వడం అతనికి ఇష్టం లేదు..
- ముసుగు తీయలేక రాద్ధాంతం చేస్తున్నాడు
- భక్తులెవ్వరికైనా.. తిరుమలకు వెళ్లే స్వేచ్ఛ ఉంది
- అలాంటివాళ్లు.. సాంప్రదాయాన్ని పాటిస్తారు..
- చర్చిలోనైనా.. మసీదులకైనా.. అదే విధానం
- జగన్ తప్పులు చేస్తుంటే.. మేం సమర్థించాలా?
- అప్పుడు.. దేవుడు మమ్మల్ని క్షమిస్తాడా?
- భక్తుల మనోభావాలు దెబ్బతీయడం సబబు కాదు
- అబద్ధాలు, అర్థంలేని వాదనలు జగన్ మానాలి
- మతసామరస్య పరిరక్షణకు త్వరలో కొత్త చట్టం
- స్పష్టం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- జగన్ అబద్ధాల ప్రచారాలపై తీవ్ర ధ్వజం



అమరావతి (చైతన్య రథం): 'తిరుమలకు రావొద్దని మేం అన్నట్టు జగన్ మాట్లాడుతున్నారు. శ్రీవారి భక్తులు ఎవ్వరికైనా తిరుమల వెళ్లే స్వేచ్ఛ ఉంది. కాకపోతే.. అన్యమతస్తులు తిరుమలకు వెళ్తే అక్కడి సాంప్రదాయాలు పాటించాలి. మత నియమాలను గౌరవించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సచివాలయంలో శుక్రవారం సీఎం విలేకరులతో మాట్లాడుతూ... సాంప్రదాయాలను పాటించడం ఎన్నో దేవాలయాల్లో ఉంది. తిరుమలకు రావొద్దని జగన్‌కు ఎవరూ చెప్పలేదు. డిక్లరేషన్ ఇవ్వాల్సి వస్తుందన్న కారణంతోనే జగన్ రాలేదు. ఇటీవల జరిగిన కొన్ని పరిణామాల వల్ల శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినడంతో వారు ఆందోళనలో ఉన్నారు. మతసంఘాలు, రాజకీయ పార్టీలకు సంబంధించి వేలమంది మోహరిస్తుండటంతో అవాంఛనీయ ఘటనలు జరగకుండా యాక్ట్ 30ని పోలీసులు అమలు చేశారు. తిరుమలకు వెళ్లకుండా ఉండేందుకు జగన్‌కు ఏం సాకులు ఉన్నాయో తెలీదు? తిరుమల వెళ్లకుండా తనకు నోటీసులు ఇచ్చారని చెప్పడం వక్రీకరణ రాజకీయాలకు నిదర్శనం. తిరుమలకు రావొద్దని నోటీసులు ఇచ్చారని అబద్ధాలు చెప్పడం కాదు, మీడియాకు ఆ నోటీసులు చూపించాలి. పచ్చి అబద్ధాలతో ప్రజల్ని మభ్యపెట్టాలని చూడటం సబబు కాదు. ప్రజాజీవితంలో ఉండే అందరం కొన్ని సాంప్రదాయాలు పాటించాలి. సమాజంలో ఏ మతానికైనా కొన్ని సాంప్రదాయాలు, ఆచారాలు ఉంటాయి. వాటిని ప్రతిఒక్కరూ గౌరవించాలి. దేవుని ఆచారాలు, సాంప్రదాయాలకంటే వ్యక్తులు గొప్పకాదు. వాటిని ధిక్కరించేలా ఎవరూ ప్రశ్నించకూడదు' అని ముఖ్యమంత్రి చంద్రబాబు జగన్ తీరుపై ధ్వజమెత్తారు.

### చర్చి, మసీదుకెళ్లినా సాంప్రదాయం పాటించాలి

'హిందువులకు అతిపెద్ద పుణ్యక్షేత్రం, దివ్యక్షేత్రం తిరుమల. జీవితంలో ఒక్కసారైనా శ్రీవారిని దర్శించకుని మొక్కులు తీర్చుకోవాలని భక్తులు భావిస్తారు. తిరుమల పుణ్యక్షేత్రం ఏపీలో ఉండటం మన అదృష్టం. ఆ పుణ్యక్షేత్ర పవిత్రను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉంది. తిరుమల వెళ్లినప్పుడు నియమాలు, ఆచారాలు, సాంప్రదాయాలు పాటించకపోతే భక్తుల మనోభావాలు దెబ్బతింటాయి. అది గ్రహించకుండా జగన్ నిర్లక్ష్యంగా మాట్లాడటం సబబు కాదు. గతంలో డిక్లరేషన్ ఇవ్వకుండా వెళ్లాను.. అప్పుడు కూడా వెళ్తానని అనడం తెంపరితనాన్ని బయటపెట్టుకోవడమేనని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. 'ఇంతకముందు నిబంధనలు అతిక్రమించావు... ఇప్పుడు మళ్లీ అతిక్రమిస్తావా? అతిక్రమించి బెదిరించి లోపలికెళితే అది చట్టమవుతుందా? చట్టాలు చేసే శాసనసభ్యులం మనమే వాటిని గౌరవించకపోతే ప్రజలెలా గౌరవిస్తారు? రౌడీయిజం చేస్తామంటే కుదరదు. ఇతర మతస్తులు ఎవరొచ్చినా తిరుమలలో డిక్లరేషన్ ఇచ్చి వెళ్లారు. ఆ విషయాన్ని గ్రహించు' అని జగన్‌కు హితోక్తి పలికారు. నాలుగు గోడల మధ్య బైబిల్ చదవుతా అన్నాడు... బయటకు వెళ్తే ఇతర మతాలను గౌరవిస్తాననీ అంటున్నారు. నియమాలను అనుసరించడం గౌరవం అవుతుందికానీ, ఉల్లంఘిస్తానని చెప్పడం మతాలను గౌరవించడమా? అని ముఖ్యమంత్రి నిలదీశారు. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నన్ను ఎవరూ అడగలేదు... ఇప్పుడెందుకు అడుగుతారని ఎదురు ప్రశ్నించడం సమంజసం కాదని హితవు పలికారు. తానుసైతం చర్చికి, మసీదులకు వెళ్లినప్పుడు సాంప్రదాయాలు తప్పకుండా పాటిస్తానని అంటూ.. అధికారికంగా మతసామరస్యాన్ని కాపాడతాం, వ్యక్తిగతంగా సొంత మతాన్ని అనుసరిస్తాం' అని చంద్రబాబు స్పష్టం చేశారు.

### భక్తుల మనోభావాలు దెబ్బతీసే అధికారం ఎవరిచ్చారు?

గతంలో ఉన్న టెండరు నిబంధనలు ఎందుకు మార్చారో జగన్ సమాధానం చెప్పాలని సీఎం చంద్రబాబు డిమాండ్ చేశారు. వ్యాపారులను ప్రోత్సహించి రివర్స్ టెండరింగ్‌లో తక్కువ రేటుకే వస్తుందని కల్తీ నెయ్యిని తీసుకుని అపవిత్రం చేశారు. భక్తులు కూడా చాలాసార్లు చెప్పారు, అన్నప్రసాదం, ప్రసాదం బాగోవడం లేదని. నాసిరకం పదార్థాలు వాడి తప్పుడు పనులు చేశారు. అందుకే అన్ని దేవాలయాల్లో ప్రక్షాళన చేపట్టాం. రామతీర్థంలో రాముడి తల తీస్తే నిందితులను పట్టుకుని శిక్షించలేదు. అంతర్వేదిలో రథం తగలబడితే వాస్తవాలు బయటపెట్టలేదు. కనకదుర్గమ్మ గుడిలో వెండి సింహాలు దొంగిలిస్తే చర్యలు తీసుకోలేదు. ఇటీవల అనంతపురం జిల్లాలోని హనకనహల్‌లో ఈశ్వర్‌రెడ్డి అనే వైసీపీ కార్యకర్త రథాన్ని తగలెట్టారు. మతసామరస్యాన్ని దెబ్బతీస్తే మిన్నకుండిపోవాలా? జగన్‌లాంటి వ్యక్తులకు రాజకీయాల్లో ఉండే అర్హత ఉందా? భక్తుల మనోభావాలు దెబ్బతీసే అధికారం ఎవరిచ్చారు.? ఇంట్లో కూర్చుని నెపం ఇతరులపై వేస్తున్నారు. డిక్లరేషన్‌పై సంతకం పెట్టడం ఇష్టం లేక కార్యక్రమం రద్దు చేసుకుని.. తిరిగి దౌర్జన్యం, బ్లాక్‌మెయిల్ మాటలు మాట్లాడుతున్నారు.' అని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్వరంతో ఆగ్రహం వ్యక్తం చేశారు.

### త్వరలో కొత్త చట్టం తెస్తున్నాం

'త్వరలో కొత్త చట్టం తెస్తామని, దాని ప్రకారం ఎవరు ఏ ప్రార్థనాలయాలకు వెళ్లినా అక్కడి సాంప్రదాయాలు గౌరవించాల్సిందేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మాజీ ముఖ్యమంత్రినే రానివ్వకుంటే దళితులను రానిస్తారా? అని జగన్ అర్థంపర్థంలేని వాదనకు దిగడం దిగజారుడు రాజకీయంగా ముఖ్యమంత్రి అభివర్ణించారు. 'దళితులను రానివ్వరని ఎవరు చెప్తున్నారు. నీ స్వార్థం కోసం దళితులను వాడుకుంటావా? తిరుమల వెళ్లడం ఇష్టంలేకే వివిధ రకాలుగా బురదజల్లుతున్నారు. జగన్ చెప్పే మాటలకు విశ్వసనీయత ఉండదు. ఒక దేవుడి భక్తుడిగా చెప్తున్నా... ఆ 4 ట్యాంకుల కల్తీ నెయ్యి వాడకుండా ఉంటే చాలా సంతోషించేవాడిని. అవి వాడినందునే బాధపడుతున్నా.. మనోవేదనతో ఉన్నా. వెంకటేశ్వరునికి అపచారం చేశారు' అని సీఎం బలంగా స్పష్టం చేశారు. 4 ట్యాంకుల నెయ్యిని వెనక్కి పంపేశారుకదా అన్న విషయాన్నే ప్రశ్నిస్తున్నాడు జగన్. మరి అంతక ముందు వరకూ వాడారు కదా? టెస్టులో తేలింది కాబట్టి వెనక్కి పంపామని చంద్రబాబు స్పష్టం చేశారు. టీటీడీలో వరల్డ్ క్లాస్ ల్యాబ్ ఏర్పాటు చేస్తామని, పవిత్రత పరిరక్షణకు ఏంచర్యలు తీసుకోవాలో అన్నీ తీసుకుని.. అపచారాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉంది. భక్తుల మనోభావాలు దెబ్బతీస్తామంటే కుదరదు' అని స్పష్టం చేశారు.

### అర్థంలేని వాదనతో అపచారం

పందికొవ్వును బంగారంతో, ఆవు నెయ్యిని రాగితో పోల్చడం జగన్ పార్టీ మనుషులు మాట్లాడటం దుర్మార్గం, హేయం, మరో అపచారమని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి చెత్తమాటలు భక్తుల మనోభావాల దెబ్బతీయవా.? అని నిలదీస్తూనే.. మీరు ఏం మాట్లాడినా భరించాలా.? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క తిరుమలే కాదు టీటీడీ ఆధ్వర్యంలో నడిచే దేవాలయాల్లో నిబంధనలు పాటిచాలి. దేశంలో మతసామరస్యం కాపాడటానికి సెక్యులరిజం విధానాన్ని తెచ్చారు... మనోభావాలు దెబ్బతీయడానికి కాదు. నేను కూడా ఏదైనా దేవాలయంలో సాంప్రదాయాలు పాటించడం ఇష్టం లేకపోతే వెళ్లను. ముఖ్యమంత్రిగా ఉండి చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడినందుకు జగన్ సిగ్గుపడాలి. చట్టాలు గౌరవించి, రాజ్యాంగం అతిక్రమించనని చేసిన ప్రమాణాలు గుర్తులేదా? సాంప్రదయాలు గౌరవించి, పాటించడానికి ముఖ్యమంత్రి మొదటి వ్యక్తిగా ఉండాలి అని హితవు పలికారు. నెయ్యిని అడల్ట్రేషన్ టెస్టులు చేయడంవల్ల 18సార్లు వెనక్కిపంపామని జగన్ చెప్పడం.. వాస్తవాలను వక్రీకరించడమేనని చంద్రబాబు స్పష్టం చేశారు. తిరుమల కొండపై ఎక్విప్‌మెంట్ లేకుండా ఎలా పరీక్షలు చేశారు? అని నిలదీశారు. వివిధ ప్రాంతాలకు సంబంధించిన వారిని టీటీడీ బోర్డు మెంబర్లుగా పెట్టడం తప్పుకాదు... దాన్ని జంబో బోర్డుగా మార్చడం తప్పని చంద్రబాబు అన్నారు. ఏ సర్వీసులో ఉన్న వ్యక్తిని తీసుకుని తిరుమల జాయింట్ ఈవోగా నియమించారని, చివరకు సర్వాధికారాలు అతనికి అప్పగించి ఎన్నెన్ని అపచారాలకు పాల్పడ్డారని చంద్రబాబు తీవ్రస్వరంతో దుమెత్తిపోశారు. 'తిరుమలలో జరిగిన అక్రమాలపై విజిలెన్స్ విచారణ వేశాం. పదే పదే అబద్ధాలు తిరిగి చెప్తున్నారు. తెలీసో, తెలీకో తప్పులు జరిగితే క్షమించమనడానికి దేవుడికి పూజ చేస్తారు. నువ్వు కూడా తెలిసో తెలీకో తప్పులుచేస్తే విచారం వ్యక్తం చేయి. అంతేతప్ప ఎదురుదాడి చేస్తానంటే కుదరదు అని హెచ్చరించారు. వెంకటేశ్వరస్వామికి అపచారం చేసిన వాళ్లను నేను వెనకేసుకు రావాలా? అప్పుడు భగవంతుడు నన్ను క్షమిస్తాడా.? వాళ్ల అపచారాలను నేను శభాష్ అనాలా.? వాళ్ల తప్పులను నేను కప్పిపుచ్చాలా.? సెక్యులర్ దేశంలో ఇలాంటి పరిణామాలు జరగడానికి కారణం జగన్‌లాంటి వ్యక్తులే' అని సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు.

### జగన్ తప్పులు చేస్తుంటే.. సమర్థించాలా?

'మానవత్వం అని మాట్లాడుతున్నాడు... మానవత్వానికి, మతసామరస్యానికి తేడా తెలీదా? పాబ్లో ఎస్కోబార్‌లాగా జగన్‌లీలలు కూడా ఒక్కొక్కటి బయటకు వస్తున్నాయి. ఎస్కోబార్‌కు, జగన్‌కు పెద్ద తేడా లేదు. చెప్పిన అబద్ధాలు పదేపదే చెప్తూ సొంత పత్రిక, బ్లూ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. నెయ్యిలో కల్తీనే జరగలేదని ఈవో చెప్పారని అబద్ధాలు చెప్తున్నాడు. ఈఓ పదేపదే చెప్పారు.. ఏఆర్ కంపెనీ 8 ట్యాంకులు పంపితే అందులో 4 ట్యాంకులు వాడారు... పెద్దఎత్తున ఫిర్యాదులు రావడంతో 4 నాలుగు ట్యాంకర్లకు సంబంధించిన నెయ్యిని ల్యాబ్‌కు పంపారు. ఎన్డీడీబీ ఇచ్చిన రిపోర్టును కూడా తప్పుపడుతున్నారు. నెయ్యి కల్తీ అయ్యిందన్న రిపోర్టును బయట పెట్టకపోతే మేము తప్పు చేసినట్లు కాదా? దేవుడు మమ్మల్ని ఎలా క్షమిస్తారు? తెలిసో తెలీకో తప్పులు జరిగాయని క్షమించాలని ప్రతి ఏటా ఆగస్టు 15 తర్వాత పవిత్ర ఉత్సవాలు చేస్తారు. కానీ నెయ్యి కల్తీ జరగడంతో ఇటీవల సంప్రోక్షణ, శాంతియాగం చేశారు అని సీఎం వివరించారు.

## నిబంధనలు పాటించాల్సిందే

### తిరుమల వెళ్లే ప్రతి ఒక్కరికీ వర్తిస్తుంది: సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): తిరుమల శ్రీవారి సన్నిధికి వెళ్లే ప్రతి ఒక్కరూ తితిదే నిబంధనలు పాటించాలని సీఎం చంద్రబాబు కోరారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్ట్ పెడుతూ.. 'భక్తుల మనోభావాలు, ఆచారాలకు భిన్నంగా ఏ ఒక్కరూ వ్యవహరించొద్దని విజ్ఞప్తి చేస్తున్నా. కలియుగ వైకుంఠమైన తిరుమల శ్రీవారి ఆలయం కోట్లాది హిందువులకు అతిపెద్ద పుణ్యక్షేత్రం. దివ్యక్షేత్రం ఏపీలో ఉండటం మనందరి అదృష్టం.ఏడుకొండల వాడి పవిత్రతను కాపాడేందుకు, భక్తుల మనోభావాలను పరిరక్షించేందుకు మా ప్రభుత్వం ఎప్పుడూ అత్యంత ప్రాధాన్యమిస్తుంది. తిరుమల దర్శనానికి వెళ్లే ప్రతి భక్తుడు అత్యంత నియమ నిష్టలతో,శ్రద్ధాసక్తులతో స్వామివారిని ఆరాధిస్తారు. భక్తులు అత్యంత పవిత్రంగా భావించే ఈ క్షేత్ర పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉంది. శ్రీవారి సన్నిధికి వెళ్లే ప్రతి ఒక్కరూ ఆలయ నియమాలు, ఆగమశాస్త్ర ఆచారాలను, తితిదే నిబంధనలను తప్పక పాటించాలని కోరుతున్నా. భక్తుల మనోభావాలకు, ఆలయ ఆచారాలకు భిన్నంగా ఎవరూ వ్యవహరించొద్దని విజ్ఞప్తి చేస్తున్నా' అని చంద్రబాబు ట్వీట్ చేశారు.

# టూరిజానికి పరిశ్రమ హోదా





- పర్యాటక రంగానికి పూర్వ వైభవం తెస్తాం
- బీచ్ ఫెస్టివల్స్‌తో బీచ్ టూరిజం అభివృద్ధి
- ప్రకాశం బ్యారేజీ వద్ద సీ ప్లేన్ ఏర్పాటు
- శ్రీశైలం తదితర ప్రాంతాలకు ట్రిప్పులు..
- 20 శాతం ఉద్యోగాల కల్పనకు యోచన
- ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెల్లడి
- అట్టహాసంగా వరల్డ్ టూరిజం డే నిర్వహణ

అమరావతి (చైతన్య రథం): పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా కల్పించి అనేక రాయితీలు అందిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శుక్రవారం ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ ఔత్సాహికు లను చూస్తుంటే మళ్లీ ఈ రాష్ట్రంలో టూరిజాన్ని బ్రతికిస్తామన్న నమ్మకం వస్తుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా పర్యాటక దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ప్రతిఒక్కరికీ శుభాకాంక్షలు తెలిపారు. టూరిజం అంటే కేవలం ప్రాంతాల సందర్శనే కాదని, అదొక అన్వేషణ, మనశ్శాంతి ఉత్తేజం, ఒక అనుభవమని వ్యాఖ్యానించారు. దైనందిన జీవితంలో మనిషికి ఎదురవుతున్న వత్తిడిని నియంత్రించడానికే పర్యాటక ప్రాంతాలకు వెళుతున్నాడన్నారు. ఇందుకోసం భారతీయులు లక్షల కోట్లు ఖర్చు పెట్టి విదేశాలకు వెళ్తున్నారని, ఆయా దేశాలకు ఆదాయం తరలి పోతుందన్నారు. అదే మన దేశంలో పర్యాటక రంగానికి అనువైన పరిస్థితులు కల్పిస్తే ఆ ఆదాయం మనకే ఉంటుందన్నారు. ఇంత వరకు సోషలిజం, కమ్యూనిజం తదితర వాటిగురించి మాట్లాడుకున్నాం, ప్రస్తుతం మనందరం టూరిజం గురించే మాట్లాడుకుంటున్నామని అన్నారు. టూరిజం ద్వారా హోటళ్లు, ట్రావెల్స్ తదితర రంగాల్లో ఇతోధికంగా ఉపాధి కలుగుతుందని, వ్యవసాయం తరువాత ఎక్కువమందికి ఉపాధి కల్పించే రంగంగా టూరిజం నిలుస్తుందన్నారు. దేశంలో టూరిజంవల్ల జీడీపీలో 6.5 శాతం ఆదాయం వస్తుంటే, మన రాష్ట్రంలో 7.1 శాతం ఆదాయం లభిస్తుందన్నారు.

ఒకప్పుడు టూరిజం బాగుండేది కాని ఐదేళ్లుగా కుంటుపడిందని, మరలా రాష్ట్రంలో పర్యాటక రంగానికి పూర్వ వైభవం తెస్తామని సీఎం చెప్పారు. దేశంలోని ఇతర రాష్ట్రాల నుంచి ఏడాదికి 24 కోట్లమంది మన రాష్ట్రానికి వస్తుంటే, విదేశీయులు 1.7 లక్షల మంది మాత్రమే వస్తున్నారన్నారు. 2014-2019లో 20.6శాతం కాంపౌండ్ యాన్యువల్ గ్రోత్ రేట్ (సీఏజీఆర్) ఉండగా, గత ఐదేళ్లలో 3.3శాతానికి పడిపోయిందన్నారు. అతిథి దేవోభవ అనేది తెలుగువారి నానుడి అంటూ, టూరిజానికి ఆ సూక్తి అవసరమన్నారు. టూరిజంపై మార్కెటింగ్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. మన రాష్ట్రంలో అపార తీరప్రాంతం, అపార సహజ వనరులు, నదులు, చరిత్ర, సంస్కృతి, ప్రాచీన ఆలయాలు, బౌద్ధ ఆరామాలు, 13వన్య ప్రాణ అభయారణ్యాలు, మూడు జాతీయ పార్కులు ఇలా ఎన్నో విధాలుగా పర్యాటకులను ఆకర్షించే ప్రాంతాలు ఉన్నాయన్నారు.

హస్త కళలకు కొండపల్లి, కళంకారీ, లేపాక్షి తదితర సుసంపన్నమైన కళలకు మన రాష్ట్రం నిలయమన్నారు. తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి మన రాష్ట్రంలో కొలువై ఉండటం అదృష్టమన్నారు. హిందూవులు జీవితంలో ఒక్కసారైనా తిరుపతికి వచ్చి దర్శనం చేసుకోవాలని కోరుకుంటారన్నారు. కాని ఇటీవల లడ్డూ విషయంలో వివాదమైందని, ప్రతి మతంలో ఒక సాంప్రదాయం, పద్ధతులు ఉంటాయని, వాటిని మనందరం గౌరవించాలన్నారు. దర్శనానికి డిక్లరేషన్ ఇవ్వకుండా పోవడం తప్పే అన్నారు. లడ్డు తయారీలో యానిమల్ ఫ్యాట్ ఉందని ల్యాబ్‌లు తేల్చాయని, శ్రీ వేంకటేశ్వర స్వామి పవిత్రతను కాపాడటానికి తాను బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. శ్రీశైలం మల్లన, విజయవాడ కనకదుర్గమ్మ, సింహాచలం అప్పన్న, అన్నవరం, అరసవెల్లి సూర్యదేవాలయం లాంటి ఎన్నో పుణ్యక్షేత్రాలు మన రాష్ట్రంలో ఉన్నాయన్నారు. పుట్టపర్తి సత్యసాయి బాబా వద్దకు నాలుగు రోజులు ఉందామని వెళ్లి టూరిస్టులు ఆరు నెలలు వరకు ఉండి మానసిక ప్రశాంతత పొందేవారన్నారు. ఇటీవల విజయవాడకు వరద ముంపువస్తే నేను పది రోజులు ఇక్కడే ఉండి బురదలో సైతం దిగి బాధితులకు సాయం అందించానన్నారు. నాతోపాటు నాయకులు, అధికారులు, మంత్రులు కూడా సాధారణ పరిస్థితులు నెలకొల్పడానికి తీవ్రంగా కష్టపడ్డారన్నారు. ప్రజలు సైతం తమవంతు సహకారం అందించారన్నారు. మనస్సున్న ఎంతో మానవతా మూర్తులు విరాళాల రూపంలో బాధితులను ఆదుకోవడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. ప్రపంచస్థాయి పర్యాటకాన్ని ఆకర్షించే టెంపుల్ టూరిజం, ఎకో టూరిజం, అడ్వెంచర్ టూరిజం, వెల్‌నెస్ టూరిజం, ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ టూరిజం ఇలా అనేక విభిన్నరకాల టూరిజం ఎట్రాక్షన్‌లపై దృష్టి సారించనున్నామన్నారు. అందమైన ప్రాంతాలైన అరకు, లంబసింగి, పాపికొండలు, దిండి, మారేడుమిల్లి, బొర్రా గుహలు, కంభాలకొండ, కోనసీమలాంటి అందాలు మన రాష్ట్రంలో పెట్టుకుని మనం సరిగా మార్కెటింగ్ చేయగలిగితే టూరిజం ఖచ్చితంగా అభివృద్ధి చెందుతుందన్నారు. అలాగే బీచ్ టూరిజం అభివృద్ధి చేసి బీచ్ ఫెస్టివల్‌లు ఏర్పాటు చేసుకుంటే రాష్ట్రానికి మంచి ఆదాయం వస్తుందన్నారు. అలాగే వాటర్ స్పోర్ట్స్, సీ ప్లేన్‌లు కూడా ఏర్పాటు చేయనున్నామని, ప్రకాశం బ్యారేజీ వద్ద సీ ప్లేన్ దిగుతుందని, ఇక్కడి నుండే శ్రీశైలం తదితర ప్రాంతాలకు ట్రిప్‌లు ఉంటాయన్నారు. సూర్యలంక, కాకినాడ, మచిలీపట్నం తదితర బీచ్‌లలో బ్లూ ఫ్లాగ్ సర్టిఫికేషన్ కోసం కృషి చేస్తున్నామన్నారు. హార్స్‌లీ హిల్స్, లేపాక్షి, గండికోట తదితర పర్యాటక ప్రాంతాల అభివృద్ధి చేయనున్నామన్నారు.

2014-19 మధ్య చేసుకున్న ఎంవోయూలన్నీ నిలిచిపోయాయని, ఔత్సాహికులందరూ పారిపోతే, మళ్లీ ఈ ప్రభుత్వంలో ఇప్పుడు పిలిచామని, 40మంది ఔత్సాహికులు ముందుకు వచ్చారన్నారు. పర్యాటక రంగానికి 2014-19లో రూ.2 వేల కోట్లు ఖర్చుపెడితే.. గత ప్రభుత్వం ఐదేళ్లలో రూ.167 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. రాష్ట్రంలో ఐకానిక్‌గా గుర్తించిన ఐదు ప్రాంతాలను అభివృద్ధి చేస్తామన్నారు. టూరిజానికి ఇండస్ట్రీ స్టేటస్ ఇస్తున్నామని సభికుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. అంతేకాకుండా నెలరోజుల్లో దీనికి సంబంధించి విధివిధానాలు పూర్తి చేస్తామన్నారు. ఇండస్ట్రీలకు ఇచ్చే బెనిఫిట్స్ అన్నీ టూరిజానికి కూడా కల్పిస్తామన్నారు. రాత్రి 12 గంటలవరకు హోటళ్లు నిర్వహించుకునేలా ఆదేశాలు ఇస్తున్నామన్నారు. రాష్ట్రంలో ప్రశాంతమైన వాతావరణం కల్పించి టూరిజానికి పెద్దపీట వేస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వారసత్వంగా వచ్చిన అందమైన లోగిళ్లను అద్దెకిచ్చే పరిస్థితులు కల్పించి ఆదాయం వచ్చేలా, టూరిస్టులకు ప్రయోజనం కలిగేలా చేస్తామన్నారు. పర్యాటక అభివృద్ధి కోసం ప్రాజెక్టులతో ముందుకువస్తే ప్రభుత్వపరంగా రాయితీలు కల్పిస్తామన్నారు.

ఆదోనిలో రూ.100 కోట్లతో నిర్మించిన విమలా రీజెన్సీని, చంద్రగిరి కోటలో రూ.6 కోట్లతో లైట్స్ అండ్ షో ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే అనకాపల్లి బొజ్జనకొండలోనూ లైట్స్ అండ్ షోలను ఈరోజే ప్రారంభించటం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధి ఏపీ టీడీసీ ఐఆర్సీటీసీతో ఒప్పందం చేసుకుందన్నారు. టూరిస్టులు ఎక్కువమంది రావాలంటే మనలోనూ మార్పు రావాలి. మోసం చేసే ఆలోచన కనీసం దగ్గరకు కూడా రానివ్వకూడదు. మనింటికి గెస్ట్ వస్తే ఎలా ఆతిథ్యమిస్తామో, మన ప్రాంతానికివచ్చే టూరిస్టులను ఆదరించనప్పుడే పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందన్నారు. టూరిజం ద్వారా మొత్తం ఉపాధి కల్పనలో కనీసం 20 శాతం ఉద్యోగాలు కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి తెలియజేశారు

పర్యాటక రంగంలో విశిష్ట సేవలు అందించిన 38 మందికి అవార్డులను ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందించారు. పర్యాటక దినోత్సవ కార్యక్రమంలో ఏపీటీడీసీ ఛైర్మన్ నూకసాని బాలాజి, శాసనసభ్యులు గద్దే రామ్మోహన్ రావు, వసంత కృష్ణ ప్రసాద్, పర్యాటక శాఖ ఉన్నతాధికారులు వినయ్ చంద్, అభిషిక్త్ కుమార్, జిల్లా కలెక్టర్ సృజన తదితరులు పాల్గొన్నారు.







చైతన్యరథం

# పునరుత్పాదక శక్తివైపు ఏపీ పరుగు

- ఏపీ జెన్కో-ఎన్‌హెచ్‌పీసీల మధ్య కీలక ఒప్పందం
- సీఎం సమక్షంలో సంతకాలు చేసుకున్న ప్రతినిధులు
- భవిష్యత్ భద్రతకు ఇదొక మైలురాయి: చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): ఏపీ జెన్కో (ఆంధ్రప్రదేశ్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్) మరియు ఎన్‌హెచ్‌పీసీ (నేషనల్ హైడ్రో పవర్ ఎలక్ట్రిక్) సంయుక్త భాగస్వామ్యంతో ఆంధ్రప్రదేశ్‌ను పునరుత్పాదక శక్తిరంగంలో అగ్రస్థానంలో నిలిపేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో ఒప్పందం కుదిరింది. కార్యక్రమానికి విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్, విద్యుత్ శాఖ కార్యదర్శి కె విజయానంద్, ఏపీ జెన్కో ఎండీ కెవిఎన్ చక్రధర్ బాబు, ఇతర ప్రముఖులు హాజరయ్యారు.

ఈ ఒప్పందంతో ఏపీ జెన్కో ప్రస్తుతమున్న 8,800 మెగావాట్ల సామర్థ్యానికి అదనంగా 8,560 మెగావాట్ల సామర్థ్యాన్ని పెంచుకోవడం, ఎన్‌హెచ్‌పీసీకి ప్రస్తుతమున్న 7100 మెగావాట్ల సామర్థ్యానికి అదనంగా 4,600 మెగావాట్ల సామర్థ్యాన్ని పెంచుకుంటూ దేశంలోని వివిధరకాల ప్రాజెక్టులకు పునరుత్పాదక శక్తిని అందించే ప్రాముఖ్యత సంతరించుకుంది. దీనివలన ఆంధ్రప్రదేశ్ పునరుత్పాదక శక్తి ఉత్పాదనలో ముందడుగు వేయడమే కాకుండా, సోలర్, విండ్, మరియు పంప్డ్‌స్టోరేజ్ ప్రాజెక్టులకు భారత ప్రభుత్వ ప్రోత్సాహకాలు అందుతాయి. దీంతోపాటు నెడ్కాప్ 39,000 మెగావాట్ల మిశ్రమ సామర్థ్యంతో 36 పంప్డ్ నిల్వ ప్రాజెక్టులకు ఉపయోగపడే 36 ప్రదేశాలను గుర్తించి పునరుత్పాదక శక్తి అభివృద్ధికి కృషి జరుగుతుంది. ఏపీ జెన్కో దాని కొత్త పంప్డ్ నిల్వ ప్రాజెక్టుల కోసం 6,020 మెగావాట్ల సామర్థ్యంతో 11,200 మెగావాట్ల సౌర విద్యుత్ కర్మాగారాలను ఏర్పాటు చేయడం ద్వారా సాహసోపేతమైన దిశ తీసుకోవడంతోపాటు, ప్రస్తుత విద్యుత్ కర్మాగారం ఆవరణలోవున్న ఖాళీభూమిలో, ఏపీ ట్రాన్స్‌కో సబ్‌స్టేషన్‌లలో 150 మెగావాట్ల సౌర విద్యుత్ కర్మాగారాలను ఏర్పాటు చేస్తోంది. ఏపీ జెన్కో మరియు ఎన్‌హెచ్‌పీసీ మధ్య భాగస్వామ్యం ఐదు పంప్డ్ నిల్వ ప్రాజెక్టులలో 5,070 మెగావాట్ల అభివృద్ధిని, వివిధ దశలలో ఐదేళ్లలో పని ప్రారంభించడం కొరకు అంచనావేయడం జరిగింది.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ లక్ష్య సాధనలో ఏపీ జెన్కో మరియు ఎన్‌హెచ్‌పీసీల యొక్క కృషిని ప్రశంసించారు. ఈ ఒప్పందం ద్వారా రాష్ట్రానికి భవిష్యత్ భద్రత చేకూరడమే కాదని, దేశవ్యాప్త పునరుత్పాదక శక్తి లక్ష్యాలను అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేసినట్టు అవుతుందని అన్నారు. విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ ఈ ఒప్పందం ఏపీ భవిష్యత్తును భద్రపరిచే ఒక అడుగుగా భావించాలన్నారు.

విద్యుత్ శాఖ కార్యదర్శి కె. విజయానంద్ మాట్లాడుతూ ఏపీ జెన్కో మరియు ఎన్‌హెచ్‌పీసీల మధ్య జరిగే భాగస్వామ్యం, ఇతర రాష్ట్రాలకు ఒక మోడల్‌గా పనిచేస్తుందని, ప్రాంతీయ మరియు జాతీయశక్తి అవసరాలను సుస్థిరంగా తీర్చడానికి సహాయపడుతుందన్నారు. ఏపీ జెన్కో ఎంపీ కెవిఎన్ చక్రధర్ బాబు మాట్లాడుతూ తమ సంస్థ పునరుత్పాదక శక్తిరంగంలో అర్థవంతమైన సహకారం అందించ గలదని అంటూ, ప్రధాన ప్రాజెక్టులైన అప్పర్ సీలేరు పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు (1,350 మెగావాట్లు) మరియు కమలాపాడు పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు (950 మెగా వాట్లు) పనులువేగంగా అవుతున్నాయన్నారు. ఎన్‌హెచ్‌పీసీ సీఎండి మాట్లాడుతూ ఏపీ జెన్కోతో కలిసి పని చేయడంవల్ల వారి సంస్థ పునరుత్పాదక శక్తిని వివిధ రకాలుగా అభివృద్ధి చేయడానికి సహాయపడుతుందని, ఇది ఆంధ్రప్రదేశ్‌ను భారత దేశంలో పునరుత్పాదక శక్తి ఉద్యమంలో ముందువరుస రాష్ట్రంగాచేస్తుందన్నారు. ఈ ఒప్పందంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మరియు దేశం సుస్థిర మరియు శక్తిభద్రత భవిష్యత్ కోసం లక్ష్యాలను సాధించడానికి దారి తీస్తుందని తెలిపారు.

## గ్రామ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ల నిలిపివేత

### ఏపీ సర్కార్ ఉత్తర్వులు జారీ

అమరావతి(చైతన్యరథం): ఏపీలోని కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. గ్రామ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లు చేపట్టాలన్న గత సర్కార్ ఇచ్చిన నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది. ఈ మేరకు శుక్రవారం రెవెన్యూ శాఖ స్పెషల్ సీఎస్ సిసోడియా జీవో జారీ చేశారు. దాంతో గ్రామ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లు బంద్ కానున్నాయి. గత ప్రభుత్వం గ్రామ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ల విధానం తీసుకొచ్చింది. స్థానికంగా ప్రజలు గ్రామాల్లో రిజిస్ట్రేషన్లు చేసుకునే వ్యవస్థను ఏర్పాటు చేసింది. అయితే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గత ప్రభుత్వ నిర్ణయాలపై సమీక్ష చేస్తోంది. ఈ విధానానికి క్రయ, విక్రయదారుల నుంచి స్పందన తక్కువగా ఉందని గుర్తించారు. గడిచిన రెండేళ్లలో సుమారు 3700 గ్రామ సచివాలయాల్లో దీనిని ప్రారంభించగా ఇప్పటి వరకూ రవేల రిజిస్ట్రేషన్లే జరిగాయని లెక్కలు చెబుతున్నాయి. వీటివల్ల అదనంగా ఖర్చు, మానవ వనరుల వృథాతో పాటు సాంకేతిక సమస్యలు ఉన్నాయని అధికారులు ముఖ్యమం త్రి చంద్రబాబు ఓ నివేదికను సమర్పించారు. అంతేకాక గ్రామాల్లోని సచివాలయాల్లో దస్తావేజుల రిజిస్ట్రేషన్ల ప్రక్రియ నామ మాత్రంగా సాగుతోందని నివేదికలో ప్రస్తా వించినట్లు తెలిసింది. దీని అమలు కోసం గ్రామ సచివాలయాల్లో పనిచేసే డిజిటల్ అసిస్టెంట్లకు ప్రత్యే కంగా శిక్షణ కూడా ఇచ్చింది. పంచాయతీ కార్యదర్శులకు రిజిస్ట్రేషన్ చేసే అధికారాలు కల్పించింది. అయితే కేవలం ప్రభుత్వం ఇచ్చిన ఇళ్లకు సంబంధించిన రిజిస్ట్రేషన్లు మాత్రమే ఎక్కువగా సచివాలయాల్లో జరిగాయి. అంతే తప్ప సాధారణంగా జరిగే భూముల క్రయ, విక్రయ దస్తావేజుల రిజిస్ట్రేషన్లు జరగడం లేదని ముఖ్యమంత్రి దృష్టికి వెళ్లింది. దాంతో సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ల వ్యవస్థ రద్దుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదం తెలిపారు. ఈ నేపథ్యంలో సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది.




## మానవత్వం చాటుకున్న మంత్రి పార్థసారథి

- ఆసుపత్రికి రోడ్డు ప్రమాద బాధితురాలి తరలింపు
- మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం

నూజివీడు/ఏలూరు(చైతన్యరథం): రోడ్డు ప్రమాద బాధితురాలిని ప్రత్యేక వాహనంలో ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్నారు రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల మంత్రి కొలుసు పార్థసారథి. చాట్రాయి మండలంలో పర్యటన నిమిత్తం శుక్రవారం ఆయన నూజివీడులో తన కార్యాలయానికి వస్తుండగా తుక్కులూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం చూసి వెంటనే స్పందించారు. స్వయంగా తన వాహనం దిగి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మెర్సీపూడికి చెందిన కె.సాల్వే అనే మహిళను హుటాహుటిన ప్రత్యేక వాహనంలో నూజివీడు ఏరియా ఆసుపత్రి పంపించారు. ఆసుపత్రి సూపరింటెం డెంట్ నరేంద్రసింగ్‌కు ఫోన్ చేసి సదరు మహిళను ప్రాణాపాయం నుంచి కాపాడి మెరుగైన వైద్య సేవలందించాలని, ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తనకి తెలియజేయాలని ఆదేశిం చారు. మానవత్వంతో వ్యవహరించిన మంత్రి



పార్థసారథిపై స్థానికులు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. తాను ప్రజా సేవకుడిని అని చెప్పడమే కాదు చేతల్లో చేసి చూపించారని కొనియాడుతున్నారు.

## గనుల శాఖ ఘనుడు వెంకటరెడ్డికి రిమాండ్

### విజయవాడ జైలుకు తరలింపు



విజయవాడ(చైతన్యరథం): గనుల శాఖ మాజీ డైరెక్టర్ వెంకటరెడ్డికి విజయవాడ ఏసీబీ కోర్టు అక్టోబరు 10 వరకు రిమాండ్ విధించింది. దాంతో ఆయనను విజయవాడ జైలుకు తరలిం చారు. గనుల లీజుల్లో అక్రమాలకు పాల్పడ్డారన్న ఫిర్యాదుతో ఈ నెల 11న ఏసీబీ అధికారులు ఆయనపై కేసు నమోదు చేసి గత గురువారం రాత్రి హైదరాబాద్‌లో అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అనంతరం విజయవాడకు తరలించి ఏసీబీ కోర్టులో హాజరు పర్చగా రిమాండ్ విధించింది. ఈ కేసులో ఏ1గా వెంకటరెడ్డి సహా ఏడుగురిపై ఎఫ్ఐఆర్ నమోదు అయింది. వైసీపీ సీనియర్ నేతలు గత ఐదేళ్లు ఇసుక, ఖనిజం, గనుల దోపిడీకి వెన్నుదన్నుగా నిలిచారని ఫిర్యాదులు వచ్చాయి. జేపీవీఎల్, జీసీకేసీ, ప్రతిమ సంస్థలకు అనుచిత లబ్ధి చేకూర్చారని ఆరోపణలు ఉన్నాయి. జగన్ హయాంలో ఇసుక విధానం ముసుగులో ఏకంగా రూ.2,566 కోట్లు దోచేసినట్లు ఏసీబీ దర్యాప్తులో తేలింది. గత ప్రభుత్వంలో అనేక అక్రమాలు, అవకతవకలకు పాల్పడ్డారనే అభియోగాలపై కొద్దిరోజుల క్రితమే రాష్ట్ర ప్రభుత్వం వెంకటరెడ్డిని సస్పెండ్ చేసింది.

చైతన్యరథం

# మరింత మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలలు



- కనీస మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించాలి
- శ్రీకాకుళంలో మున్సిపల్ ఎలిమెంటరీ పాఠశాల పనితీరు బాగుంది
- అందరం కలసికట్టుగా పనిచేసి సర్కారు స్కూళ్లను బలోపేతం చేద్దాం
- అమరావతిలో అత్యాధునిక సౌకర్యాలతో వరల్డ్ క్లాస్ సెంట్రల్ లైబ్రరీ
- నవంబర్ 14న మెగా పేరెంట్స్- టీచర్స్ మీటింగ్‌లు
- నవంబర్ 11న నేషనల్ ఎడ్యుకేషన్ డే ఘనంగా నిర్వహించాలి
- అక్టోబర్ 3 నుండి దసరా సెలవులు
- పాఠశాల విద్య ఉన్నతాధికారులతో సమీక్షలో మంత్రి లోకేష్

అమరావతి(చైతన్యరథం): ప్రభుత్వ స్కూళ్లలో కనీస మౌలిక సదుపాయాల కల్పనపై అధికారులు దృష్టిసారించాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. పాఠశాల విద్య బలోపేతానికి చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో మంత్రి లోకేష్ ఉండవల్లి నివాసంలో శుక్రవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. సమీక్షలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ... తొలుత పాఠశాలలను లీక్ ప్రూఫ్‌గా మార్చాలి, ప్రభుత్వ స్కూళ్లలో బెంచీలు ఏర్పాటు చేయాలి, మంచినీరు, టాయిలెట్స్ వంటివి పూర్తిస్థాయిలో కల్పించాలి, కంప్యూటర్ ల్యాబ్స్ ఏర్పాటు చేయాలి, అవసరాన్ని బట్టి అదనపు తరగతి గదులపై దృష్టి సారించాలని సూచించారు. పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్స్ ఏర్పాటు చేసి వాటి ద్వారా ఇంటర్నల్ అస్సెస్మెంట్ చేసే ప్రక్రియను అధ్యయనం చెయ్యాలని ఆదేశించారు. తాను ఇటీవల ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన శ్రీకాకుళం మున్సిపల్ ఎలిమెంటరీ పాఠశాల, అకనంబట్టు హైస్కూళ్ల పనితీరు బాగుందని తెలిపారు. శ్రీకాకుళం మున్సిపల్ ఎలిమెంటరీ స్కూలులో విద్యార్థుల హ్యాండ్ రైటింగ్, పర్ఫార్మెన్స్ బాగున్నాయని, రాష్ట్రవ్యాప్తంగా కాపీ బుక్స్, డ్రాయింగ్ బుక్స్‌తో విద్యార్థుల హ్యాండ్ రైటింగ్ మెరుగుపర్చే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. శ్రీకాకుళం స్కూలులో కేవలం రూ.50వేలతో అక్కడి టీచర్లు తరగతి గదులను బాగుచేసుకున్నారని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో నాడు-నేడు, కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా పెద్దఎత్తున డబ్బు ఖర్చుచేసినా ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థులు ఎందుకు తగ్గిపోయారు, లోపం ఎక్కడుందో తెలుసుకొని సరిదిద్దాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ స్కూళ్ల బలోపేతం, మెరుగైన ఫలితాల కోసం నవంబర్ 14న రాష్ట్రవ్యాప్తంగా మెగా పేరెంట్స్ - టీచర్స్ సమావేశాలు నిర్వహించి ఫీడ్ బ్యాక్ తీసుకుంటామని తెలిపారు. ఇందులో ముఖ్యమంత్రి నుంచి వార్డు మెంబర్ వరకు అందరం భాగస్వాములం అవుతామన్నారు. స్కూళ్లలో ఫలితాల మెరుగుదలపై ప్రతి మూడు నెలలకు సమీక్ష నిర్వహిస్తామని చెప్పారు. రాష్ట్రంలో గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు గ్రంథాలయాల బలోపేతంపై చర్చించారు. కొద్దిపాటి నిధులు వెచ్చిస్తే నిరుద్యోగ యువతకు ఇవి ఎంతగానో ఉపయోగ పడతాయన్నారు. త్వరలో అమరావతిలో అత్యాధునిక సదుపాయాలతో వరల్డ్ క్లాస్ సెంట్రల్ లైబ్రరీ ఏర్పాటు చెయ్యాలని నిర్ణయించారు. రాష్ట్రవ్యాప్తంగా లెర్నింగ్ ఎక్సెలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (లీప్) ప్రోగ్రామ్‌పై కేపీఎంజీ ప్రతినిధులు నారాయణన్, సౌమ్య పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. పాఠశాల విద్య రోడ్ మ్యాప్, 117 జీవో, ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు, టెట్, మెగా డీఎస్సీ నిర్వహణపై సమావేశంలో చర్చించారు. స్వర్ణాంధ్రలో భాగంగా స్కూల్ వారీగా విజన్ డాక్యుమెంట్ రూపకల్పన అంశంపైనా సమాలోచనలు జరిపారు. వరదల కారణంగా ఉపాధ్యాయ దినోత్సవం జరపలేకపోయామని, నవంబర్ 11న నేషనల్ ఎడ్యుకేషన్ డే ను ఘనంగా నిర్వహించి ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించాలని అధికారులను మంత్రి లోకేష్ ఆదేశించారు. ఉపాధ్యాయులు, సంఘాల కోరిక మేరకు దసరా సెలవులు అక్టోబర్ 3 నుండే ఇవ్వాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశంలో పాఠశాల విద్య కార్యదర్శి కోన శశిధర్, కమిషనర్ విజయరామరాజు, సమగ్రశిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్య ప్రక్షాళన

- వచ్చే ఏడాది నుంచి మొదటి సంవత్సరంలో ఎన్‌సీఈఆర్టీ బుక్స్
- ప్రశ్నాపత్రంలోనూ మార్పులు
- పోటీ పరీక్షల కోసం విద్యార్థులకు సామర్థ్య పరీక్షలు
- ఇంటర్మీడియట్ విద్యపై సమీక్షలో మంత్రి నారా లోకేష్



అమరావతి(చైతన్యరథం): ప్రభుత్వ ఇంటర్మీడియట్ విద్యలో సమూల మార్పులు తీసుకురానున్నట్లు విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ప్రతి ఏడాది ప్రభుత్వ ఇంటర్మీడియట్ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థుల సంఖ్య తగ్గుతున్న నేపథ్యంలో ఇంటర్మీడియట్ విద్యలో చేపట్టాల్సిన సంస్కరణలపై అధికారులతో మంత్రి లోకేష్ శుక్రవారం సమీక్ష నిర్వహించారు. వచ్చే ఏడాది నుంచి ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎన్‌సీఈఆర్టీ పుస్తకాలు ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించారు. ప్రైవేటు ఇంటర్ కళాశాలలు అనుసరిస్తున్న విధానాలు, ప్రభుత్వ ఇంటర్ కళాశాలల పనితీరును ఈ సందర్భంగా అధికారులు వివరించారు. పనిదినాలు, అకడమిక్ కేలండర్, సిలబస్, అధ్యాపకుల పని విభజన, పరీక్షల షెడ్యూల్, పేరెంట్-టీచర్ మీటింగ్‌లు, అధ్యాపకులకు శిక్షణ, విద్యార్థుల అటెండెన్స్, విద్యార్థుల సామర్థ్యం పెంపు వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. జేఈఈ, నీట్, ఈఏపీ సెట్ వంటి పోటీ పరీక్షలకు శిక్షణ కోసం విద్యార్థులకు సామర్థ్య పరీక్షలు నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో ఇంటర్మీడియట్ విద్యపై కనీస సమీక్ష లేదని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వచ్చే ఏడాది నుంచి ఇంటర్మీడియట్ ప్రశ్నాపత్రాల్లో మార్పులు తీసుకురానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఇంటర్మీడియట్ విద్య డైరెక్టర్ కృతికా శుక్లాతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# నవంబరులో సాగునీటి సంఘాల ఎన్నికలు

- రైతుల ప్రాతినిధ్యంతో వ్యవస్థను గాడిన పెడతాం
- జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు



అమరావతి(చైతన్యరథం): రైతు సమస్యలను గుర్తించి ముఖ్యమంత్రి చంద్రబాబు సాగునీటి వ్యవస్థకు పునరుజ్జీవం తీసుకురావాలని నిర్ణయం తీసుకున్నారని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఇందులో భాగంగా సాగునీటి సంఘాల ఎన్ని కలకు ప్రభుత్వం సిద్ధమైందని...అందుకు సంబంధించి జీవోను మంత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏపీ సచివాలయంలో శుక్రవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. నవంబరు మొదటివారం నాటికి సాగునీటి సంఘాల ఎన్నికలు పూర్తి చేస్తామని తెలిపారు. గత ప్రభుత్వంలో నిర్వీర్యమైన సాగునీటి వ్యవస్థను సాగునీటి సంఘాల ద్వారా రైతుల ప్రాతినిధ్యంతో గాడిలో పెడతామని వెల్లడించారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఇరిగేషన్ వ్యవస్థలో పూడికలు, మరమ్మతులు, గేట్లు, గట్ల వంటి వాటికి నిర్వహణ, పర్యవేక్షణ లేదని చెప్పారు. గత వైసీపీ పాలన రైతులకు శాపంగా మారిందని విమర్శించారు. నేడు రైతుల ప్రాతినిధ్యంతో ఇరిగేషన్ శాఖ పనిచేస్తుందని తెలిపారు. ప్రతి ఆయకట్టు శివారు సాగు భూములకూ నీరు అందేలా సాగునీటి సంఘాల ప్రాతినిధ్యంతో ఇరిగేషన్ శాఖ ప్రణాళికా బద్ధంగా పనిచేస్తుందని తెలిపారు.

# నేడు తిరుపతికి సిట్ బృందం

- కల్తీ నెయ్యి కేసు విచారణకు తొలిసారి భేటీ
- డీఎస్పీ స్థాయి అధికారిని నియమించే అవకాశం

తిరుపతి(చైతన్యరథం): తిరుమల మహా ప్రసాదం లడ్డూ తయారీలో ఉపయోగించే నెయ్యి కల్తీ అంశంపై విచారించేందుకు ఏర్పాటు చేసిన సిట్ బృందం శనివారం తిరుపతిలో మొదటిసారిగా భేటీ కానుంది. తర్వాత విచారణకు సంబంధించిన పలు అంశాలపై చర్చించనున్నారు. తిరుపతి తూర్పు పోలీసు స్టేషన్‌లో పోలీసులు నమోదు చేసిన కల్తీ నెయ్యి కేసుకు సంబంధించి విచారణాధికారిగా ఒక డీఎస్పీ స్థాయి అధికారిని సిట్ చీఫ్ నియమించనున్నారు. సిట్ విచారణ పూర్తి అయ్యేంత వరకు బృందానికి కావలసిన భవనాలు, ఆఫీస్ మెటీరియల్, కంప్యూటర్ వంటి వస్తువులను టీటీడీ కల్పించనుంది. రెండు మూడురోజుల్లో సిట్ బృందం మౌలిక వసతులను సమకూర్చుకుని విచారణను వేగవంతం చేయనుంది. మొదటిసారిగా సమావేశం అవుతున్న సిట్ బృందానికి సిట్ చీఫ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి దిశా నిర్దేశం చేయనున్నారు.

## ఇదెక్కడి వితండవాదం?

**- జగన్ తీరుపై మంత్రి లోకేష్ మండిపాటు**

అమరావతి(చైతన్యరథం): తిరుమల పర్యటన రద్దు చేసుకుని మీడియాతో జగన్ రెడ్డి మాట్లాడిన తీరుపై రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ మండిపడ్డారు. జగన్ వితండ వాదం చేస్తున్నారని ఎక్స్ వేదికగా తప్పు బట్టారు. హిందూ మతాన్ని తప్పు పట్టే ఇదెక్కడి అహంకారం? పరమత సహనం, మత సామరస్యం పట్టని ఇదెక్కడి మూర్ఖత్వం? దేశాన్ని తక్కువ చేసి కించపరిచే ఇదెక్కడి ధిక్కారం.. అని మంత్రి లోకేష్ దుయ్యబట్టారు.

# కుమార్తె వైద్యవిద్యకు ఇంటిపై రుణం పొందేందుకు సాయం చేయండి



- తనఖా రిజిస్ట్రేషన్ అంటూ మోసంతో జీపీఏ, సేల్ డీడ్ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు
- మంత్రి నారా లోకేష్ 36వ రోజు "ప్రజాదర్బార్"కు విన్నపాలు
- అడిగిన వెంటనే స్పందించి దివ్యాంగుడికి వీల్ చైర్ అందించిన మంత్రి లోకేష్

అమరావతి(చైతన్యరథం): ఉండవల్లిలోని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ 36వ రోజు "ప్రజా దర్బార్"కు విన్నపాలు వెల్లువెత్తాయి. మంగళగిరి నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై శుక్రవారం మంత్రి లోకేష్‌ను స్వయంగా కలిసి విన్నవించారు. ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని పరిశీలించిన మంత్రి.. సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

### అప్పటికప్పుడే వీల్‌చైర్ అందించి మంచి మనసు చాటుకున్న మంత్రి

పుట్టుకతో పూర్తి అంగవైకల్యం బారిన పడి, కనీసం మాట్లాడలేని స్థితిలో ఉన్న దివ్యాంగుడి అభ్యర్థన మంత్రి నారా లోకేష్‌ను కదిలించింది. ప్రజాదర్బార్‌కు వచ్చే దివ్యాంగుల సౌకర్యార్థం ఉండవల్లి నివాసంలో పలు వీల్‌చైర్‌లను అందుబాటులో ఉంచారు. అలాంటి ఒక వీల్‌చైర్‌లో వచ్చిన కుంచనపల్లికి చెందిన గాథం ఆనంద్ తేజ తల్లిదండ్రుల సాయంతో మంత్రి నారా లోకేష్‌ను కలిశారు. తనను బయటకు తీసుకెళ్లేందుకు తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారని, ఆర్థిక పరి స్థితి అంతంతమాత్రంగా ఉన్న తనకు వీల్‌చైర్ అందిం చి ఆదుకోవాలని విజ్ఞప్తిచేశారు. దివ్యాంగుడు అడిగిందే తడవుగా అదే వీల్‌చైర్‌ను అందించి మంత్రి నారా లోకేష్ తన గొప్ప మనసు చాటుకున్నారు. మంత్రి నారా లోకేష్ మానవతా హృదయం పట్ల ఆనంద్ తేజ తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. అదే వీల్ చైర్‌తో ఇంటికి తిరిగివెళ్లారు.

### మంగళగిరి నియోజకవర్గం నుంచి వచ్చిన విజ్ఞప్తులు

కుమార్తె వైద్యవిద్య కోసం బ్యాంకు రుణం పొందేందుకు తన ఇంటికి ఎంటీఎంసీ, సీఆర్డీయే నుంచి పూర్తి అనుమతులు మంజూరయ్యేలా ఆదేశాలు ఇవ్వాలని పెదవడ్లపూడికి చెందిన మున్నంగి పానకాలు.. మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. 2009లో తన స్థలంలో రెండంతస్తుల ఇల్లు నిర్మించుకున్నానని, నిర్మాణ సమయంలో కార్పొరేషన్ విధివిధానాలు గ్రామానికి పూర్తిస్థాయిలో రానందున నిర్మాణ అనుమతులు తీసుకోలేదని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. కోలాట్రల్ షూరిటీ నిమిత్తం ఇంటిని తనఖా పెట్టి రుణం పొందేందుకు కార్పొరేషన్ ద్వారా తన ఇంటికి అనుమతులు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు.

వైసీపీ పాలనలో నకిలీ పాస్‌పుస్తకాలతో గుంటూరు జిల్లా సిరిపురంలోని తన భూమిని అన్యాక్రాంతం చేశారని, విచారించి తగిన న్యాయం చేయాలని మంగళగిరి బాపనయ్య నగర్‌కు చెందిన షేక్ షబ్బీర్ విజ్ఞప్తి చేశారు. గిఫ్ట్ డీడ్ కింద సంక్రమించిన తమ భూమిని షేక్ అబ్దుల్ కరీం రీసర్వే చేయించి నకిలీ పాసుపుస్తకాలు సృష్టించారని ఫిర్యాదు చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామి ఇచ్చారు.

ఇంజనీరింగ్ చదివిన తనకు విజయవాడ, మంగళగిరి ప్రాంతాల్లో ఐటీ జాబ్ అవకాశం కల్పించాలని ఆత్మకూరుకు చెందిన కొండ మణికంఠరెడ్డి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

భర్త చనిపోయిన తనకు వితంతు పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని మంగళగిరికి చెందిన చందులూరు విజయకుమారి విజ్ఞప్తి చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో పలుమార్లు దరఖాస్తు చేసినా ఫలితంలేదని వాపోయారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

సొంత ట్రాక్టర్ కలిగిఉన్న తన భర్తకు స్థానికంగా ఉచిత ఇసుక సరఫరా చేసేందుకు అవకాశం కల్పించాలని మంగళగిరికి చెందిన జొన్నకూటి వెంకటరమణ విజ్ఞప్తి చేశారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతున్నామని, టీడీపీ సానుభూతిపరులనే నెపంతో గత వైసీపీ ప్రభుత్వంలో ఇసుక సరఫరా విషయంలో అక్రమ కేసులు నమోదుచేశారని ఆవేదన వ్యక్తంచేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

### రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన విజ్ఞప్తులు

తనఖా రిజిస్ట్రేషన్ అని చెప్పి మోసంతో జీపీఏ, సేల్ డీడ్ రిజిస్ట్రేషన్ చేసుకుని తమభూమిని స్వాధీనం చేసుకునేందుకు యత్నిస్తున్నారని, విచారించి తగిన న్యాయం చేయాలని కాకినాడ జిల్లా భీమవరపుకోటకు చెందిన ఆళ్ల దేవి.. మంత్రి నారా లోకేష్‌ను కలిసి కన్నీటి పర్యం తమయ్యారు.

కుటుంబ అవసరాలకోసం తమ భూమిని తనఖా అని చెప్పి మళ్ల కోటేశ్వరరావు వద్ద 11లక్షల రూపాయల రుణం తీసుకున్నాం. అయితే తనఖా రిజిస్ట్రేషన్ సమయంలో డాక్యుమెంట్ రైటర్‌తో కలిసి నమ్మించి మోసంచేశారు. ముందు తనఖా రిజిస్ట్రేషన్ అని తమకు ఆవిధంగానే స్టాంప్ పేపర్ చూపించారు. తర్వాత పేపర్‌మార్చి జీపీయే, సేల్ డీడ్ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే.. పొరపాటు జరిగిందని చెప్పి స్టాంప్ పేపర్‌పై రాసి ఇచ్చారు. ఇప్పుడు వడ్డీతో కలిసి తమను రూ.43లక్షలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాడని, భూమిని స్వాధీనం చేసుకునేందుకు యత్నిస్తున్నాడని ఫిర్యాదు చేశారు. విచారించి తగిన న్యాయం చేయాలని వేడుకున్నారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

అన్నమయ్య జిల్లా కోడూరు ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో లెక్చరర్‌గా పనిచేస్తున్న తన భర్త గుండెపోటుతో అకాల మరణం చెందారని..బీఎస్సీ, బీఈడీ చదివిన తనకు వయోపరిమితిని సడలించి కారుణ్య నియామకం కింద ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని కొరివి దాక్షాయణి విజ్ఞప్తి చేశారు. భర్త మరణంతో తమ జీవితాలు అంధకారమయ్యాయని, పిల్లల ఆలనాపాలన కోసం ఉద్యోగం కల్పించాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసు కుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

టీడీపీ సానుభూతిపరుడనే నెపంతో వైసీపీ పాలనలో అక్రమంగా తనపై కేసులు నమోదు చేశారని,విచారించి కేసులను ఉపసంహరించడంతోపాటు.. మంగళగిరి ఎంటీఎంసీ పరిధిలో చేసిన కాంట్రాక్టు పనుల బిల్లులు మంజూరయ్యేలా ఆదేశాలు ఇవ్వాలని గుంటూరు 50వ డివిజన్‌కు చెందిన పఠాన్ బాజీ విజ్ఞప్తిచేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

వేద, బుడగ,జంగం కులాలకు షెడ్యూల్ క్యాస్ట్(ఎస్సీ) సర్టిఫికెట్ మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని పశ్చిమగోదావరిజిల్లా మేడపాడుకు చెందిన ఇంగువ ఆనందరావు విజ్ఞప్తి చేశారు.పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

గత పదేళ్ల నుంచి వైద్య ఆరోగ్య శాఖలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న స్టాఫ్ నర్స్, ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీ షియన్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని ఏపీ హెల్త్, మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీఇచ్చారు.




















చైతన్యరథం

# సీఎం సహాయ నిధికి రిలయన్స్ సాయం రూ.20 కోట్లు

- ముఖ్యమంత్రిని కలిసిన బోర్డు సభ్యుడు ఎంపీఎస్ ప్రసాద్
- ఐటీసీ గ్రూప్ ఛైర్మన్ అండ్ ఎండి విరాళం రూ.2 కోట్లు
- సీఎం సహాయ నిధికి వెల్లువెత్తిన విరాళాలు




నీతా అంబానీ, రిలయన్స్ ఫౌండేషన్ తరపున రిలయన్స్ ఇండస్ట్రీస్ బోర్డు మెంబర్ ఎంపీఎస్ ప్రసాద్, ఆ సంస్థ ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మెంటార్ పీవీఎల్ మాధవరావులు రూ.20 కోట్లు

అమరావతి (చైతన్య రథం): ఇటీవల కురిసిన వర్షాలు, వరదలవల్ల నష్టపోయిన వరద బాధితులకు ఆపన్న హస్తం అందించేందుకు పలువురు దాతలు ముందుకొస్తున్నారు. శుక్రవారం సచివాలయంలో పలువురు దాతలు ముఖ్యమంత్రి చంద్రబాబుని కలిసి సీఎం సహాయనిధికి భారీగా విరాళాలు అందించారు.

నీతా అంబానీ, రిలయన్స్ ఫౌండేషనన్ తరఫున రిలయన్స్ ఇండస్ట్రీస్ బోర్డు సభ్యుడు ఎంపీఎస్ ప్రసాద్, సంస్థ ఏపీ తెలంగాణాల మెంటార్ పీవీఎల్ మాధవ రావ్‌లు రూ.20కోట్లు సీఎం సహాయ నిధికి విరాళంగా అందించారు. ఐటీసీ గ్రూపు ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ రూ.2 కోట్లు,ఎల్జీ పాలిమర్స్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ ప్రతినిధి కె.రాణా రూ.2 కోట్లు, చెన్నైలోని సాగర్ గ్రంథి ఎక్స్‌పోర్ట్స్ ప్రైవేటు లిమిటెడ్ ఎండీ జి గ్రంథిచెల్లారావ్ రూ.1.5కోట్లు, ఆర్కియన్ ఫౌండేషన్ (ఆర్కియన్ కెమికల్ ఇండస్ట్రీస్)నిర్వాహకులు పెందుర్తి ప్రమీల, ఆమె తనయుడు పెందుర్తి రంజిత్‌లు రూ.కోటి, ఉంగుటూరు నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తల తరఫున ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు రూ.84.83లక్షలు, బొబ్బిలి ఎమ్మెల్యే బేబీనాయన, మాజీ మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావులు రూ.71.50 లక్షలు, శ్రీవిద్యానికేతన్ ఎడ్యుకేషనల్ ట్రస్టు తరఫున సినీనటుడు మంచు మోహన్ బాబు, మంచు విష్ణులు రూ.25 లక్షల విరాళాల చెక్కును ముఖ్యమంత్రికి అందచేశారు. ఎం. రాంప్రసాద్ రూ.8 లక్షలు, వి. వెంకటేశ్వరరావు రూ.8 లక్షలు, బాపట్ల మండల సమాఖ్య రూ.6.20 లక్షలు, మహాప్రస్థాన్ సేవా సమితి రూ.6.10 లక్షలు, శ్రీకాకుళం డీసీసీబీ నుంచి ఎన్ శ్రీనివాసరావు రూ.5 లక్షలు, శ్రీ ఇందూ కన్‌స్ట్రక్షన్స్ రూ.5 లక్షలు, లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రూ.4 లక్షలు, బాపట్ల పిట్లవానిపాలెం మండల సమాఖ్య రూ.2.92 లక్షలు, జి. ప్రవీణ్ కుమార్‌రెడ్డి రూ.2.5 లక్షలు, రవి గోపాలకృష్ణ రూ.2.3 లక్షలు, మైనేని మాధవి చౌదరి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ రూ.2 లక్షలు, పి. అరుణ్‌కుమార్ రూ.2 లక్షలు, క్రిష్ణారావు మైనేని రూ.2 లక్షలు, జీ బసంత్ రూ.2 లక్షలు, టీ. నవీన్ రూ.2 లక్షలు, జి. రామతీర్థ రూ.1.55 లక్షలు, సీతారం చౌదరీదేవి 1.5 లక్షలు, ఎం.శారద రూ.1.11లక్షలు, కొప్పుల వెలమ సేవా సంఘం రూ.లక్ష, ఎం. క్రిష్ణకిశోర్ రూ. లక్ష, ఏపీ కేబుల్ ఆపరేటర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ రూ.లక్ష, పి. కృష్ణ సూర్య కుమార్ రూ.లక్ష, ఎంకె కిశోర్, ఎస్ఎల్‌వీ అసోసియేట్స్ రూ.లక్ష, మునిశేఖర్ రెడ్డి రూ.లక్ష, పి.శివమ్మ రూ.లక్ష, బి నరసింహమూర్తి రూ.లక్ష, సి.రామకృష్ణ రూ.లక్ష, డాక్టర్ థామస్ రూ.లక్ష, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ట్రస్ట్ రూ.లక్ష, ది ఆర్యాపురం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ రూ.లక్ష రూపాయాల విరాళాన్ని ముఖ్యమంత్రి చేతుల మీదుగా సీఎం సహాయ నిధికి అందించారు.



ఐటీసీ గ్రూపు ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సంజీవ్ పూరీ రూ.2 కోట్లు



ఎల్జీ పాలిమర్స్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ ప్రతినిధి కె.రాణా రూ.2 కోట్లు




సాగర్ గ్రంథి ఎక్స్‌పోర్ట్స్ ప్రైవేటు లిమిటెడ్, చెన్నై, ఎండీ జీ.గ్రంథి చెల్లారావ్ రూ. కోటి



ఆర్కియన్ ఫౌండేషన్ (ఆర్కియన్ కెమికల్ ఇండస్ట్రీస్) నిర్వాహకులు పెందుర్తి ప్రమీల, ఆమె తనయుడు పెందుర్తి రంజిత్‌లు రూ.కోటి



ఉంగటూరు నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తల తరపున ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు రూ.84.83 లక్షలు



బొబ్బిలి ఎమ్మెల్యే బేబీనాయన, మాజీ మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావులు రూ.71.50 లక్షలు



శ్రీవిద్యానికేతన్ ఎడ్యుకేషనల్ ట్రస్టు తరపున సినీ నటులు మంచు మోహన్ బాబు, మంచు విష్ణులు రూ.25 లక్షలు



విజయవాడకు చెందిన బాలుడు కోడె శ్రీకరణ్ నాలుగు సంవత్సరాలుగా కిడ్డీ బ్యాంకులో దాచుకున్న సొమ్ము రూ.10వేలు

# వరద బాధితులకు బాసటగా..

## పలువురు దాతల విరాళాలు - మంత్రి లోకేష్‌కి అందజేత

ఉండవల్లి(చైతన్యరథం): విజయవాడ వరద బాధితు లను ఆదుకునేందుకు దాతలు ముందుకు వస్తున్నారు. విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌ను కలిసి శుక్రవారం పలువురు విరాళాలు అందజేశారు. వరద బాధితులను ఆదుకునేందుకు సాయం అందించిన వారికి మంత్రి నారా లోకేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.

విజయనగరానికి చెందిన లెండి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ వైస్ ఛైర్మన్ పి.శ్రీనివాసరావు రూ.5 లక్షలు.

గుంటూరుకుచెందిన తరుణీ అసోసియేట్స్ ప్రతినిధులు రూ.5 లక్షలు.

మంగళగిరికి చెందిన శిందే లక్ష్మయ్య మెమోరియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ నిర్వాహకులు రూ.2 లక్షలు.

గుంటూరుకు చెందిన అవినాష్ ఏజెన్సీస్ యాజమాన్యం రూ.2 లక్షలు.

గన్నవరంకు చెందిన ఎంకే గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ నిర్వాహకులు రూ.లక్ష

ఆదోనికి చెందిన జి.కృష్ణమ్మ రూ.లక్ష.

ఎంకే గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రతినిధులు రూ.లక్ష.

గుంటూరుకు చెందిన వడ్లమూడి సోమయ్య రూ.60,635 అందజేత

మంగళగిరి నియోజకవర్గం పెదవడ్లపూడికి చెందిన లూథరన్ చర్చ్ నిర్వాహకులు రూ.30వేలు.

కుప్పంకు చెందిన పి.శివ కార్తీక్. పి.మురుగన్ రూ.20వేలు.

















# ప్రతిపక్షంలో ఉన్నా జగన్‌కు జనం గోడు పట్టదు

- ప్రతిపక్ష నేత హొదా కోసం కోర్టుకు వెళ్లటంలో ఆంతర్యమేమిటి?
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు యనమల

అమరావతి(చైతన్యరథం): అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా జగన్ రెడ్డికి ప్రజల సంక్షేమం పట్టదు అన్న విషయం ఈ వంద రోజుల్లో ఆయన వైఖరిని చూస్తే తెలుస్తోందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ వంద రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లో కంటే బెంగళూరు ఎలహంక పాలెస్‌లోనే జగన్ ఎక్కువ రోజులు గడిపాడని యనమల తప్పుబట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెల రోజులు గడవకముందే రాష్ట్రపతి పాలన డిమాండ్ చేశాడంటే జగన్ ఎంత స్వార్థపరుడో, అధికార దాహంతో ఉన్నాడో అర్థమవుతోందన్నారు. ఎన్నికల్లో ఘోర ఓటమి భరించలేక శాంతిభద్రతల సమస్యలు సృష్టించి, అరాచక మూకలను రెచ్చగొట్టి చివరకు లా అండ్ ఆర్డర్ విఫలమైందని ఆరోపించడం గుడ్డకాల్చి



ముఖాన వేయడమేనని శుక్రవారం ఒక ప్రకటనలో యనమల దుయ్యబట్టారు.

### ఓట్లేసిన జనమే నిలదీస్తారు

శాసనసభలో ప్రతిపక్ష నేత హెూదా కావాలంటూ జగన్ కోర్టుకు వెళ్ళడం వెనుక అంతర్యమేమిటి.. ప్రతిపక్షనేత హెూదా ఇస్తేనే సభకు హాజరవుతావా.. హెూదా లేకపోతే సభకెళ్లవా.. అని వైసీపీకి ఓట్లేసిన 39 శాతం జనం నిలదీసే దుస్థితి నేడు జగన్ రెడ్డిది. వరదలతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే జగన్ రెడ్డి తనకు, తన కుటుంబానికి 3 షిఫ్టుల్లో 900 మందితో, బయటకు వెళితే 3వేల మందితో భద్రత కల్పించాలని హైకోర్టులో మరో పిటిషన్ వేశాడు. జగన్‌రెడ్డి సీఎం గా ఉన్నప్పుడు బుడమేరుకు రూ.300 కోట్లతో చేపట్టాల్సిన ఆధునీకరణ పనులు నిలిపివేయడం, అంతే కాకుండా ఐదేళ్ల పాలనలో వైసీపీ నాయ కులు ఇష్టారీతిన బుడమేరును కబ్జాలు చేయ డం వల్లనే విజయవాడను వరద ముంచె త్తింది. వరద ముంపు సమయంలో సీఎం చంద్రబాబు.. కలెక్టరేట్‌నే సీఎంవోగా చేసుకుని, బస్సులోనే బసచేసి, మోకాలి లోతు వరదనీటిలో నడుస్తూ, జెసిబిలపై వెళ్లి నేనున్నాని బాధితులకు ధైర్యం కలిగిస్తే జగన్మోహన రెడ్డి మాత్రం ఒడ్డున ఉండి... సాయం చేస్తున్న చంద్రబాబుపై గడ్డలు వేయడంపై ప్రజల్లో ఆగ్రహం పెల్లుబుకుతోందని యనమల అన్నారు.

### కాలగర్భంలో వైసీపీ

ఐదేళ్ల అవినీతి కుంభకోణాల గుట్టును 7 శ్వేతపత్రాలతో ఎన్డీఏ ప్రభుత్వం రట్టు చేసింది. మద్యంలో రూ 20 వేల కోట్లు దోపిడీ చేశారు. ఐదేళ్లలో దాదాపు 2 లక్షల ఎకరాల పేదల, ఆలయ, జమీందారీ, అసైన్డ్, 22ఏ, చుక్కల, నిషిద్ధ జాబితాల భూములన్నీ స్వాహా చేశారు. ఉత్తరాంధ్రలో విజయసాయిరెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, రాయలసీమలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ల్యాండ్ మాఫియా అరాచకాలన్నింటినీ ప్రజలే ముందుకొచ్చి బయట పెడుతున్నారు. ప్రతిరోజూ వందలాది బాధితుల నుంచి సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులకు వినతులు వెల్లువెత్తుతున్నాయి. పుష్కరం నిండకుండానే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కాలగర్భంలో కలిసేరోజు మరెంతో దూరంలో లేదు. తల్లి-చిన్నమ్మ, చెల్లెళ్లు, కుటుంబమే కాదు చివరికి పార్టీ కూడా ఛీకొట్టే దుస్థితికి జగన్ చేరాడంటే స్వయంకృతాపరాధాలే కారణం. చేసుకున్నోడికి చేసుకున్నంత మహదేవ అనేది ఇందుకేనని యనమల ఎత్తిపొడిచారు.

# సర్పంచ్ కొడుకు వందెకరాలు కబ్జా చేశాడు

- పెద్దారవీడుకు చెందిన బాధితుల ఫిర్యాదు
- భూములను విడిపించాలని వినతిపత్రం
- అర్జీలు స్వీకరించిన మంత్రి అచ్చెన్నాయుడు
- మాజీ ఎమ్మెల్యే బుర్రా అనుచరుల అక్రమాలు
- కొడాలి అండతో అక్రమ రిజర్వేషన్‌తో సర్పంచ్ పదవి
- మద్యం ఇంట్లో అమ్ముకోనివ్వడం లేదని వైసీపీ నేతల దాడి
- ప్రజావినతుల కార్యక్రమానికి తరలివచ్చిన బాధితులు



మంగళగిరి(చైతన్యరథం): తమ పట్టా భూములు, పెద్దారవీడులో దాదాపు వంద ఎకరాల భూమిని సర్పంచ్ కొడుకు దుగ్గెం చిన్నభాస్కర్ కబ్జా చేశాడని ప్రకాశం జిల్లా పెద్దారవీడు మండలానికి చెందిన భూ బాధితులు శుక్రవారం మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. భూములను కబ్జా నుంచి విడిపించాలని గొట్టం శ్రీనివాసరెడ్డి,వేసపోగు సాల్మన్‌రాజు, వేసపోగు రామయ్య, దుగ్గెం దానియేలు,వేసపోగు పెద్దయ్యలతో పాటు పలువురు బాధితులు వినతిపత్రం ఇచ్చారు. సమస్యను విన్న మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెంటనే అధికారులకు ఫోన్‌చేసి విచారించి బాధితులకు న్యాయం చేసేలా చూడాలని ఆదేశించారు. అర్జీల స్వీకరణ కార్యక్రమంలో మంత్రి అచ్చెన్నాయుడుతో పాటు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ అశోక్‌బాబు పాల్గొన్నారు. మరోవైపు పలువురు నాయకులు, కార్యకర్తల నుంచి పల్లా శ్రీనివాసరావు అర్జీలు స్వీకరించారు. గ్రీవెన్స్‌కు వచ్చిన నంద్యాల ఎంపీ శబరి పార్లమెంట్ పరిధిలోని ప్రజల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు.

### టీడీపీ తరపున సర్పంచ్‌గా పోటీ చేశానని కక్ష సాధింపు

అనంతపురం జిల్లా కనేకల్లు మండలానికి చెందిన కురభ లాలుమోహన్ కన్నీటి పర్యంతమవుతూ తమ గ్రామంలో టీడీపీ తరపున ఎవరూ పోటీచేయలేదు. 2021లో తాను మొదటిసారిగా టీడీపీ తరపున సర్పంచ్‌గా పోటీ చేశా. అప్పటి నుంచి తనపై కక్షగట్టి తన పొలంలో ధాన్యం దొంగిలించారు.ఇంట్లో ఉన్న ట్రాక్టర్లు ఎత్తుకెళ్లారు. ఆడవాళ్లపై దాడులుచేశారు. ధాన్యం కొని కొందరు డబ్బులు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు. వారిపై చర్యలకు పోలీసుల చుట్టూ అనేకసార్లు తిరిగినా పట్టించుకోలేదు. తనకు న్యాయం చేయాలని నేతల ముందు వాపోయాడు.

- 1250మంది ఉండే నాలుగు గ్రామాలను కనపర్తి పంచాయతీ నుంచి విడదీసి కొత్త పంచాయతీ ఏర్పాటు చేసి అభివృద్ధికి సహకరించాలని ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం తోపుపాలెం, పల్లెపాలెం, గోవిందరాజులపట్టపుపాలెం, మేకల సోమయ్యవారి పట్టపుపాలెం నుంచివచ్చిన పీత చంద్రశేఖర్, నటరాజ్, ఏసురత్నం, తుపాకుల సుబ్రహ్మణ్యం వినతిపత్రం ఇచ్చారు. గత టీడీపీ ప్రభుత్వంలో జీఓ వచ్చే సమయంలో వైసీపీ నేతలు అడ్డుకున్నారని..ఎన్నికల్లో లబ్ధి కోసం వారి స్వలాభం కోసం ఈ గ్రామాలు పంచాయతీగా ఏర్పడకుండా చేశారన్నారు. పేదలు ఉండే ఈ నాలుగు గ్రామాలను ఒక పంచాయతీగా ఏర్పాటు చేసి అభివృద్ధి చేయాలని వేడుకున్నారు.

### భూమిని కబ్జా చేసి కేసులు పెట్టించారు...

గత ప్రభుత్వంలో అప్పటి కనిగిరి వైసీపీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ సహకారంతో 40ఏళ్ల నుంచి తమ సాగులో ఉన్న భూమిని 22 ఏ నుంచి తొలగించి అక్ర మంగా ఇతరులకు కట్టబెట్టారని, దాన్ని నిలదీసినందుకు అక్రమ కేసులు పెట్టి ఇబ్బంది పెట్టారని ప్రకాశంజిల్లా పామూరు మండలం దాదిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన అబ్బూరి శేషయ్య, భూమి రెడ్డిపల్లికి చెందిన దావా హరికృష్ణ ఫిర్యాదు చేశారు. విచారించి తమపై అక్రమ కేసులు తొలగించాలని వేడుకున్నారు.

- కొడాలి నాని అండతో రెవెన్యూ అధికారులను తప్పుదోవ పట్టించి ఎస్సీలకు కేటయించిన సర్పంచ్ పదవి కోసం క్రిస్టియన్ మాల బీసీ-సీకి చెందిన తప్పెట ధనలక్ష్మి ఎస్సీ మాలగా ధృవీకరణ పత్రం పొంది సర్టిఫికెట్ తెచ్చుకున్నారని కృష్ణాజిల్లా నందివాడ మండలం తమిరశ గ్రామానికి చెందిన వెంకటరమణమ్మ ఫిర్యాదు చేశారు. ఆమె చదువుకున్న సర్టిఫికెట్‌లో క్రిస్టియన్ బీసీ-సీగా ఉందని.. దీనిపై అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోలేదని విన్నవించింది. ఎస్సీలకు కేటాయించిన రిజర్వేషన్‌ను అనుభవిస్తున్న ధనలక్ష్మీపై చర్యలు తీసుకోవాలని కోరింది.

### మద్యం అమ్ముకోనివ్వలేదని దౌర్జన్యం చేశారు

వైసీపీ నేతలు తెలంగాణ మద్యం తెచ్చి ఒంటరి మహిళనైన తన ఇంట్లో పెట్టి అమ్ముకోవడానికి యత్నించగా అడ్డుకున్నానని, దాంతో వైసీపీ నేతలు తన ఇంటి తలుపులు పగులగొట్టి వస్తువులు ధ్వంసం చేశారని మాచవరం మండలం మోర్జంపాడు గ్రామనికి చెందిన మరియమ్మ ఫిర్యాదు చేసింది. వారిపై పోలీసు స్టేషన్‌లో కేసుపెడితే పోలీసులు పట్టించుకోకుండా తననే 10 రోజుల నుంచి పోలీసుస్టేషన్ చుట్టూ తిప్పుతున్నారని కన్నీరు మున్నీరయ్యారు.

- ప్రకాశం జిల్లా మార్కాపురం నియోజకవర్గం సీతానాగులవరం గ్రామానికి చెందిన బోయపాటి అంకమ్మ సమస్యను వివరిస్తూ నరసింహాపురం రెవెన్యూ పరిధిలో తమకు అనువంశం ద్వారా వచ్చిన భూమిని ప్రభుత్వ ఉద్యోగి అయిన భారతుల వెంకట శ్రీనివాస శాస్త్రి అక్రమించుకున్నాడని.. తమ భూమిని విడిపించి న్యాయం చేయాలని కోరారు.

### కౌలు డబ్బు ఇవ్వకపోగా దాడిచేశారు

పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం కండ్లకుంట గ్రామ పరిధిలో తన భూమి 3.52సెంట్లు కేశబోయిన అంజికి కౌలుకు ఇవ్వగా డబ్బు ఇవ్వకుండా తమపైనే దౌర్జన్యానికి దిగి పిన్నెల్లి వెంకటరెడ్డి చేత కొట్టించారని తమకు న్యాయం చేయాలని బాధితురాలు పిన్నెబోయిన రవణమ్మ వాపోయారు. గత ప్రభుత్వంలో ప్రాణాలు తీస్తారన్న భయంతో సొంత ఊరును విడిచిపెట్టి మార్కాపురంలో బతుకుతున్నామని వివరించింది.

- కేంద్రరాష్ట్రాల భాగస్వామ్యంతో నిర్వహించ బడుతున్న వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థలో ఒప్పంద ప్రాతిపదికన నియమితులైన తనకు గత 6 నెలల నుంచి జీతాలు రావడంలేదని దాంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆత్మ సిబ్బంది వారి సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జీతాల సమస్యను త్వరగా పరిష్కరించేందుకు కృషిచేస్తానని మంత్రి వారికి హామీ ఇచ్చారు.

### పిల్లల యూనిఫామ్ కుట్టే అవకాశం కల్పించాలి

స్మాల్ స్కేల్ గార్మెంట్ మ్యానుఫ్యాక్చర్ యూనిట్లను ఏర్పాటు చేసి స్టిచ్చింగ్ మిషన్, పవర్ కటింగ్ మిషన్, పవర్ ఖాజా మిషన్, పవర్ బటన్ మిషన్‌లు అందించి ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు యూనిఫామ్‌ను కుట్టేందుకు తమకు అవకాశం కల్పించాలని గార్మెం ట్స్ మ్యానుఫ్యాక్చర్ అసోసియేషన్ మహిళా సభ్యులు మంత్రికి అర్జీ ఇచ్చారు.

- ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆర్ఏఆర్ఎస్‌లు, కేవీకేలు సుమారు 3000 మంది కాంట్రాక్టు కార్మికులైన తాము 15 సంవత్సరాల నుంచి పనిచేస్తున్నామని తమకు పని భద్రత కల్పించి వేతనం పెంచాలని వేడుకున్నారు.

-పదేళ్లుగా ఏపీఎస్ఎస్ఏపీటీ సంస్థలో డీఆర్‌పీలుగా పనిచేస్తున్న తమను ఉద్దేశపూర్వకంగా గత ప్రభుత్వంలో తొలగించారని, డైరెక్టర్‌గా ఉన్న జగదీష్ కుమార్ తమను ఉద్యోగాల్లో చేరకుండా అడ్డుకుంటున్నారని మంత్రికి పలువురు ఫిర్యాదు చేశారు. దయచేసి తాము ఉద్యోగాల్లో చేరేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

- వారసత్వ భూమిని ఆన్‌లైన్‌లో ప్రభుత్వ భూమిగా మార్చారని కొందరు.. అన్ని పత్రాలు ఉన్నా పాసు పుస్తకాలు మంజూరు చేయడం లేదని మరికొందరు నేతలకు ఫిర్యాదు చేశారు. ఉద్యోగాలు ఇప్పిస్తానని హేమంత్ సుందర్ అనే వ్యక్తి మోసం చేశాడని కోలా రాజు నేతల ముందు వాపోయాడు. మాచర్ల మండలం గాదెవారిపల్లి సబ్‌స్టేషన్‌లో పనిచేస్తున్న తనను ఉద్యోగం నుంచి తొలగిస్తామని కొంతమంది నేతలు బెదిరిస్తున్నారని ఆవుల మంద వెంకటకాశీరావు వాపోయాడు.తనకు ఉద్యోగ భరోసా కల్పించాలని వేడుకున్నాడు. తన భూమిని కొట్టేసేందుకు వైసీపీ నేతలు తనను చంపాలని చూస్తున్నారని నూర్జహాన్ ఫిర్యాదు చేశారు.









# అడవుల సంరక్షణకు అరుదైన ఒప్పందం

- ఆంధ్రప్రదేశ్, కర్ణాటక మధ్య ఆరు అంశాలపై ఎంఓయూ
- సంతకాలు చేసిన ఇరు రాష్ట్రాల అటవీ శాఖ ఉన్నతాధికారులు
- కుంకీ ఏనుగులు, సమాచార మార్పిడి, గిరిజనుల శిక్షణ, స్మగ్లర్లపై నిఘా, ఎకో టూరిజం, ప్రత్యేక టాస్క్‌ఫోర్సుల ఏర్పాటు
- కార్యక్రమంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, కర్ణాటక అటవీశాఖ మంత్రి ఈశ్వర్ బి. ఖండ్రే



అమరావతి(చైతన్యరథం): కుంకీ ఏనుగులు సహా ఆరు అంశాలపై పరస్పరం సహకరించుకునేందుకు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల అటవీ శాఖల మధ్య అంగీకారం కుదిరింది. సమగ్ర అధ్యయనం, విజ్ఞాన మార్పిడి, పరస్పర సహకారంతో అడవుల పరిరక్షణలో ముందుకు సాగాలని ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల అటవీ శాఖలు నిర్ణయించాయి. ఇప్పటి వరకు దేశంలో ఎన్నడూ లేని విధంగా రెండు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అడవుల పరిరక్షణ, వన్య ప్రాణుల సంరక్షణ, గిరిజనులకు శిక్షణ, సమాచార మార్పిడి, ఏనుగుల సమస్య, ఎకో టూరిజం వంటి కీలకమైన అంశాలపట్ల మెమోరాండం ఆఫ్ అండర్ స్టాండింగ్(ఎంయూఓ) కుదిరింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతికశాఖల మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, కర్ణాటక రాష్ట్ర అటవీ శాఖ మంత్రి ఈశ్వర్ బి.ఖండ్రే సమక్షంలో ఎంయూఓ కుదిరింది. విజయవాడలో శుక్రవారం ఓ హోటల్‌లో జరిగిన అంతర్రాష్ట్ర సమన్వయ సమావేశంలో ఇరురాష్ట్రాల అటవీశాఖ ఉన్నతాధికారులు సంతకాలు చేసి ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు. 6 కీలకమైన అంశాల్లో ఈసమన్వయం రెండు రాష్ట్రాల మధ్య నిరంతరాయంగా సాగనుంది.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... చిత్తూరు జిల్లాకు వివిధ సందర్భాల్లో వెళ్లినప్పుడు అక్కడ ప్రజలు ఏనుగుల గుంపులు పంట పొలాల మీద పడుతున్నాయని, ఆస్తి నష్టంతో పాటు ప్రాణాలు పోతున్నాయని, ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతున్నామని చెప్పారు. ఈ సమస్య కేవలం చిత్తూరు జిల్లాలో కాకుండా, రాష్ట్రంలోని పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో కూడా ఉంది.నేను అటవీశాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న వెంటనే ఈ ఏనుగుల సమస్యను ఎలా అధిగమించాలని అధికారులను అడిగాను. దీనికి వారు ఏనుగుల గుంపులను కంట్రోల్ చేయాలంటే కర్ణాటక ప్రభుత్వం వద్ద ఉన్న శిక్షణ పొందిన కుంకీ ఏనుగుల వల్లనే సాధ్యమని చెప్పారు. వెంటనే కర్ణాటక అటవీశాఖ మంత్రి ఈశ్వర్ బి.ఖండ్రేతో మాట్లాడితే ఆయన మరో మాట లేకుండా సహకరిస్తామని హామీ ఇచ్చి, రెండు రోజుల్లోనే సమావేశం ఏర్పాటుకు ముందుకు వచ్చారు. దీంతో బెంగళూరుకు వెళ్లి అక్కడ సమావేశంలో పాల్గొన్నాను. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్యతోనూ చర్చిస్తే సానుకూలంగా స్పందించారు. ఆ సమయంలో కేవలం ఏనుగుల కోసమే కాకుండా ఇరురాష్ట్రాల మధ్య ఉన్న కీలకమైన అంశాలపై పరస్పర సహకారం అవసరం అని చెప్పడంతోపాటు, ఇతర అంశాలపై కూడా సుదీర్ఘంగా చర్చించి రెండు రాష్ట్రాలు దీనిపై ఎంఓయూ చేసుకొని ముందుకు వెళ్దామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌కు ఎర్ర చందనం స్మగ్లర్ల సమస్య ఉన్నట్లే, కర్ణాటకకు శ్రీగంధం చెట్ల కొట్టివేత సమస్య అధికంగా ఉంది. పరస్పర సహకారం, ప్రత్యేక టాస్క్‌ఫోర్సుల ఏర్పాటు, వన్య ప్రాణుల సంరక్షణ,ఎకో టూరిజం అభివృద్ధి,గిరిజనులకు ప్రత్యేక శిక్షణ వంటి కీలకమైన అంశాలపై రెండు రాష్ట్రాలు కలిసి పనిచేయనున్నాయి. పరస్పరం సహకరించుకుంటూ, అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు వెళ్లాలని నిర్ణయించాం. దీనివల్ల చాలా సమస్యలు తీరుతాయి. ముఖ్యంగా రెండు రాష్ట్రాల సరిహద్దు ప్రాంత అడవుల్లో చెలరేగిపోయే అసాంఘిక శక్తులను అరికట్టవచ్చు. కర్ణాటక మనకు కుంకీ ఏనుగులను ఇవ్వడమే కాకుండా శిక్షణ కోసం మావటీలను కూడా పంపనుంది. రాష్ట్రంలో కుంకీ ఏనుగుల శిక్షణకు ప్రత్యేకంగా ఓ శిబిరం ఏర్పాటు చేయనుంది. మేం అడిగిన వెంటనే ఏనుగులను ఇవ్వడానికి ఒప్పుకోవడమే కాకుండా, అన్ని విధాలా సహకరించడానికి ముందుకు వచ్చిన కర్ణాటక ప్రభుత్వానికి, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి మార్గదర్శకంలో అడవుల పరిరక్షణ, అభివృద్ధికి మరిన్ని చర్యలు తీసుకుంటామని పవన్ కళ్యాణ్ చెప్పారు.

### రెండు రాష్ట్రాలు కలిసి పనిచేస్తాయి: ఈశ్వర్ బి.ఖండ్రే

కర్ణాటక అటవీశాఖ మంత్రి ఈశ్వర్ బి.ఖండ్రే మాట్లాడుతూ గ్లోబల్ వార్మింగ్ ప్రపంచానికి పెను శాపంగా మారుతోందన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులు కలవరపెడుతున్నాయి. ఈ సమయంలో అంతా కలిసి పని చేయాల్సిన అవసరం ఉంది. విజ్ఞాన, సమాచార మార్పిడి, సిబ్బంది శిక్షణ, గిరిజనులకు బతుకుదెరువు, స్మగ్లర్ల ఆటకట్టించే విషయాల్లో రెండు రాష్ట్రాలు సమన్వయంతో ముందుకు వెళ్లేందుకు ఈ ఎంయూఓ మార్గం చూపిస్తుంది.ఎలాంటి అరమరికలు లేకుండా రెండు రాష్ట్రాలు కలిసికట్టుగా సమస్యలను ఎదుర్కొని అడవుల పరిరక్షణకు ముందుకు కదులుతాయి. ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత పవన్ కళ్యాణ్ మొదటగా ప్రజలు ఎదుర్కొంటున్న ఏనుగుల సమస్య గురించి మాతో మాట్లాడటం, మేం చెప్పిన 48గంటల్లోనే బెంగళూరుకు వచ్చి సమావేశంలో పాల్గొనడం ఆయన నిబద్ధతకు నిదర్శనం. ఆయన ప్రజల గురించి ఆలోచించే మనిషి అని అర్థమైంది. అందుకే ఆయన అడిగిన వెంటనే కుంకీ ఏనుగులు ఆంధ్రప్రదేశ్‌కు ఇవ్వడానికి సిద్ధమయ్యాం. రానున్న రోజుల్లో అడవుల పరిరక్షణ, వన్య ప్రాణుల రక్షణ అనేది కీలకం కానుంది. రెండు రాష్ట్రాల మధ్య కుదిరిన 6 కీలకమైన ఒప్పందాలు భవిష్యత్తులో ప్రయోజనకరం అవుతాయని బలంగా నమ్ముతున్నాను. ఈ ఒప్పందాన్ని పై స్థాయి నుంచి కిందిస్థాయి అధికారుల వరకు తగిన విధంగా అమలు అయ్యేలా పనిచేస్తారని ఆశిస్తున్నాను. కర్ణాటకలో 32 ఎకో టూరిజం పార్కులు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లో కూడా వాటిని పెంచేలా చూస్తాం. ఎర్రచందనం, శ్రీగంధం స్మగ్లర్ల ఆటకట్టించేలా రెండు రాష్ట్రాలు పని చేయనున్నాయని ఖండ్రే చెప్పారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనంతరాము, అటవీశాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్, హెచ్ఓఎఫ్ఎఫ్ చిరంజీవి చౌదరి, కర్ణాటక అటవీశాఖఅడిషనల్ చీఫ్‌సెక్రటరీ మంజునాథ్ ప్రసాద్, కర్ణాటక రాష్ట్ర అటవీశాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ బ్రిజేష్ కుమార్ దీక్షిత్, ఏపీ వైల్డ్ లైఫ్ విభాగం చీఫ్ కన్జర్వేటర్ ఏకే నాయక్, కర్ణాటక వైల్డ్ లైఫ్ కన్జర్వేటర్ సుభాష్ ముల్కే, తదితరులు పాల్గొన్నారు.



# పండుగలా గ్రామాల్లో అభివృద్ధి పనులు



- అక్టోబర్ 14 నుంచి 20 వరకూ ప్రతి పల్లెలో పనులకు శ్రీకారం చుట్టాలి
- 15వ ఆర్థిక సంఘం, ఉపాధి హామీ పథకం నిధులు సద్వినియోగం కావాలి
- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారుల సమీక్షలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

అమరావతి(చైతన్యరథం): ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు మొదలుపెట్టాలని, కూటమి పాలన మొదలుపెట్టాక పంచాయతీలకు నిధుల సమస్య లేకుండా చేశామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. పాలన మొదలైన తొలి వంద రోజుల్లోనే 15వ ఆర్థిక సంఘం నుంచి రూ.1987 కోట్లు, ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. ద్వారా రూ.4500 కోట్లు నిధులు రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అందించినందున నిధుల సమస్య ఉత్పన్నం కాదన్నారు. అక్టోబర్ 14వ తేదీ నుంచి ప్రతి పంచాయతీలో అభివృద్ధి పనులను మొదలుపెట్టాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాత్రి క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో పవన్ సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామ సభలలో ఆమోదించిన పనులు, 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టే పనుల ప్రారంభం గురించి ఈసమావేశంలో చర్చించారు. 13,326 పంచాయతీల్లోనూ ఉపాధి హామీ పనులకు తీర్మానాలు చేశారని, ఆ మేరకు చేపట్టే పనులు, పని దినాల వివరాలను అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి వెబ్ సైట్, డ్యాష్ బోర్డ్ ను ప్రారంభించారు.

### మొదలుపెట్టిన పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి

అక్టోబర్ 14వ తేదీ నుంచి వారం రోజుల పాటు పనుల ప్రారంభాన్ని ఒక పండగలా చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం చేశారు. 20వ తేదీ వరకూ పంచాయతీల్లో పనుల ప్రారంభానికి సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. స్థానిక శాసన సభ్యులు, ఎంపీలు, ఎమ్మెల్సీలను ఇందులో భాగస్వాములను చేయాలని స్పష్టం చేశారు. ఒక వేదుకలా చేయడం ద్వారా గ్రామాల్లో తమకు వచ్చిన నిధులు, వాటితో చేసే పనులపై ప్రజలకు సమాచారం ఉంటుందని వివరించారు. మొదలైన పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి, తనిఖీలు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణ తేజ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# జగన్ నిజస్వరూపం వెల్లడయింది

- డిక్లరేషన్‌పై సంతకం పెట్టాల్సివస్తుందనే తిరుమల పర్యటన రద్దు
- మండిపడ్డ మంత్రి సత్యకుమార్

అమరావతి: తిరుమల శ్రీవారి దర్శన పర్యటన రద్దు చేసుకుని వైసీపీ అధినేత జగన్ రెడ్డి తన నిజస్వరూపాన్ని బయట పెట్టుకున్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ విమర్శించారు. శ్రీవారి దర్శనంపై జగన్‌కు ఏనాడూ చిత్తశుద్ధి లేదనే విషయం మరోసారి వెల్లడయిందన్నారు. జగన్ ద్వంద్వ ప్రమాణాలు, హిందూ మతం, ఆచారాల పట్ల లెక్కలేనితనాన్ని బట్టే ఆయన వైఖరేమిటో చాలా స్పష్టంగా తెలుస్తోందన్నారు. డిక్లరేషన్‌పై సంతకం చేయదలచుకోలేదు కాబట్టే తిరుమల పర్యటనను జగన్ రద్దు చేసుకున్నాడు, ఇది హిందూ మతం పట్ల ఆయనకున్న చులకనభావాన్ని తెలియజేస్తోందన్నారు. హిందువులయిన దళితులకు తిరుమల స్వామివారిని దర్శించుకునే హక్కు ఉంటుందనే విషయం కూడా జగన్‌కు తెలియక పోవటం సిగ్గుచేటు. దళితులంతా క్రిస్టియన్లని జగన్ భావిస్తున్నారు.. ఇది ఆయన అజ్ఞానానికి నిదర్శనం. జగన్ ప్రస్తావించిన సెక్యులరిజం.. అన్ని మతాలను సమానంగా గౌరవించాలని చెబుతుంది. గురుద్వారాలను సందర్శించే సిక్కేతరులు.. తలలు కప్పుకుని వెళ్లాలనే విషయం జగన్‌కు తెలియదేమో.. అని ఎక్స్‌లో మంత్రి సత్యకుమార్ పోస్ట్ చేశారు.

చైతన్యరథం

# భవిష్యత్ పర్యాటకానిదే

- ఆహ్లాదకర పర్యాటకానికి ఏపీ అనువైన ప్రాంతం
- శాంతియుత పర్యాటకానికి పెద్దపీట.. పర్యాటకాంధ్రప్రదేశ్‌కు బాటలు
- రూ. 1,000 కోట్లతో రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధి
- మెగా టూరిజం హబ్‌గా అమరావతి
- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్



అమరావతి(చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రముఖ పర్యాటక గమ్యస్థానంగా మారుస్తామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. శుక్రవారం సాయంత్రం విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో "పర్యాటకం మరియు శాంతి" అనే థీమ్‌తో నిర్వహించిన వరల్డ్ టూరిజం డే-2024 కార్యక్రమానికి మంత్రి కందుల దుర్గేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి దుర్గేష్ చేతుల మీదుగా 38 మందికి ఏపీ టూరిజం ఎక్సలెన్స్ అవార్డ్ లను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఔన్నత్యాన్ని కీర్తిస్తూ చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు ఆహూతులను అలరించాయి. కళాక్షేత్రం బయట ఏర్పాటు చేసిన పర్యాటక స్టాళ్ళని మంత్రి పరిశీలించారు.

రూ. 100 కోట్లతో కర్నూల్ జిల్లా ఆదోనిలో 250 మందికి ఉపాధి కల్పించే విమలా రిజెన్సీని, రూ.6 కోట్లతో చంద్రగిరి పోర్ట్ సౌండ్ అండ్ లైట్ షోని, రూ. 7.32 కోట్లతో అనకాపల్లి జిల్లా బొజ్జన కొండలో బౌద్ధ స్తూపం విశేషాలు తెలిపే బౌద్ధ రామాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి పర్యాటక శాఖ మంత్రి దుర్గేష్ ప్రారంభించారు. అనంతరం ప్రయాణికులకు పర్యాటక రైల్ కమ్ రోడ్డు ప్యాకేజీలు అందించే ఉద్దేశ్యంతో ఐఆర్‌సీటీసీ, ఏపీటీడీసీ సంయుక్తంగా ఒప్పందం చేసుకున్నాయి..

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. పర్యాటక రంగం ద్వారా శాంతిని నెలకొల్పాలన్న ఉద్దేశంతో పర్యాటక ఆంధ్రప్రదేశ్‌కు శ్రీకారం చుడుతున్నామన్నారు. ఆహ్లాదాన్ని కలిగించేది పర్యాటకం అయితే అందుకు అనువైన ప్రాంతం ఆంధ్రదేశమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇతర రంగాలతోపాటు పర్యాటక రంగానికి అందిస్తున్న సలహాలు, సూచనలతో త్వరలోనే రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధి కొత్త ఎత్తులకు చేరుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలైన స్వదేశీ దర్శన్, ప్రసాద్, ఛాలెంజ్డ్ బేస్డ్ ప్రోగ్రామ్, శాసి ద్వారా ఆంధ్రప్రదేశ్లో పర్యాటకాన్ని అభివృద్ధి చేసి, భారీ స్థాయిలో ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు..

### రూ. 1,000 కోట్లతో రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి చర్యలు

రూ.1000 కోట్లతో రాష్ట్రంలో పర్యాటకాన్ని అభివృద్ధి చేస్తామని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. అందులో భాగంగా కేవలం అమరావతి రాజధానిలోనే మెగా టూరిజం పేరుతో రూ.500 కోట్లు ఖర్చు చేస్తామన్నారు. శ్రీశైలం, అఖండ గోదావరి, సూర్య లంక బీచ్, సంగమేశ్వరం లాంటి ప్రాంతాలను ఐకానిక్ టూరిస్ట్ సెంటర్లుగా తీర్చిదిద్దుతామన్నారు. అక్టోబర్ 15 నాటికి కేంద్ర ప్రభుత్వానికి సమగ్ర నివేదిక(డీపీఆర్) సమర్పిస్తామన్నారు. అనంతరం రెండేళ్లలో పర్యాటక ప్రాజెక్టులన్నింటినీ పట్టాలెక్కిస్తామన్నారు.

రాష్ట్రంలో పర్యాటకాన్ని అభివృద్ధి చేసేందుకు విదేశాల నుండి పెట్టుబడులు వెల్లువలా వస్తున్నాయన్నారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ - వియత్నాం టూరిజం కాన్క్లేవ్ నిర్వహించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఆ కార్యక్రమం తర్వాత వియత్నాం నుండి విశాఖకు విమానం ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చారన్నారు. రాష్ట్రంలో నెలకొన్న శాంతియుత వాతావరణం, రాజకీయ చిత్తశుద్ధి ఇందుకు కారణం అన్నారు. పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్రం నుండి పలువురు ఔత్సాహికులు ముందుకు రావాలని, పిపిపి విధానంలో పర్యాటకాన్ని అభివృద్ధి చేయాలన్నారు. అందరం కలిసి సమీకృతంగా పనిచేసి రాష్ట్రాన్ని స్వర్ణమయంగా తీర్చిదిద్దుకుందామన్నారు..

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వచ్చాకే రాష్ట్రంలో శాంతిని సాధించుకుంటున్నామన్నారు. శాంతి స్థాపనకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు నిర్విరామంగా కృషిచేసి పర్యాటకాన్ని ఏ విధంగా అభివృద్ధి చేశారో మంత్రి వివరించారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా గడచిన ఐదేళ్లలో పర్యాటక రంగం క్షీణించిందన్నారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు.

సుదీర్ఘ పరిపాలన అనుభవం ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో, పేదల కంట కన్నీరు తుడవడమే లక్ష్యంగా పాటుపడుతున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో, కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ ఆశీస్సులతో రాష్ట్రం పర్యాటకంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.

ఏపీటీడీసీ చైర్మన్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి పర్యాటక రంగం అంటే మక్కువ అని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రంలో పర్యాటకం ఆకాశమే హద్దుగా అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. గత ఐదేళ్లలో అన్ని రంగాలు విధ్వంసం అయ్యాయని, ఈ నేపథ్యంలో రాష్ట్రాన్ని పునర్నిర్మించేందుకు సీఎం చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు.

పర్యాటక శాఖ సెక్రెటరీ వినయ్ చంద్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని పర్యాటకుల గమ్యస్థానంగా మార్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. 2004 నాటికి పర్యాటక రంగం ద్వారా 10 శాతం ఆదాయం వచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. 1980 నుండి ప్రపంచ పర్యాటక దినోత్సవం సెప్టెంబర్ 27వ తేదీన నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు.

కార్యక్రమంలో స్థానిక ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్ రావు, వసంత కృష్ణ ప్రసాద్, ఏపీటీడీసీ ఎండీ అభిషిక్త్ కిశోర్, ఈడి పద్మావతి, టూర్ ఆపరేటర్లు, హోటల్ యజమానులు, ఛాంబర్ ఆఫ్ కామర్స్, పర్యాటక శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

---

## చంద్రబాబు 100 రోజుల పాలనలో

# ప్రాజెక్టులు కళకళ

- జగన్ ఐదేళ్ల పాలనలో నీరు లేక వెలవెల
- సొంత నియోజకవర్గానికి నీరివ్వలేని అసమర్థుడు
- రాయలసీమను నిర్లక్ష్యం చేసి అన్ని విధాలా ద్రోహం చేశాడు
- సాగునీటి వ్యవస్థను రివర్స్ టెండరింగ్‌తో భ్రష్టు పట్టించాడు
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి

మంగళగిరి(చైతన్యరథం): వైసీపీ హయాంలో నీటి పారుదల ప్రాజెక్టులను గాలికొది లేశారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి ధ్వజమెత్తారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్‌కు ప్రాజెక్టుల మీద అవగాహన లేక పోవడం వల్లే గత ఐదేళ్లలో నీటి ప్రాజెక్టులు మూలనపడ్డాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ప్రాజెక్టులను అభివృద్ధి దిశగా నడిపారని పేర్కొన్నారు. పడిన ప్రతి నీటి చుక్కను ఎలా సద్వినియోగం చేసుకోవాలో.. రిజర్వాయర్లు, చెరువులు, కుంటలు, కాలువలు ఎలా నింపాలో ఏర్పాటు చేసుకున్న ప్రణాళికలను చూస్తేనే వైసీపీ ప్రభుత్వానికి, టీడీపీ ప్రభుత్వానికి ఎంత తేడా ఉందో ప్రజలు అర్థం చేసుకోవచ్చన్నారు. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వంలో సాగునీటి ప్రాజెక్టులకు రూ.12,400 కోట్లు ఖర్చు చేస్తే జగన్‌రెడ్డి ప్రభుత్వం కేవలం రూ.2,012 కోట్లు ఖర్చు చేశారు..అది కూడా ప్రాజెక్టుల నిర్వహణకు కాకుండా భూసేకరణకు మాత్రమే ఖర్చుచేసి ప్రాజెక్టులను గాలి కొదిలేశారని మండిపడ్డారు. ప్రాజెక్టుల నిర్వహణ చేతకాక శ్రీశైలం, నాగార్జునసాగర్‌లను కేంద్రం చేతులకు అప్పజెప్పారని వ్యాఖ్యానించారు.

### రాయలసీమ ప్రాజెక్టులను గాలికొదిలేశాడు

రాయలసీమ నీటిపారుదల వ్యవస్థను గత ఐదేళ్లు నిర్లక్ష్యం చేశారు. శ్రీశైలం నుంచి మొదలయ్యే నీటి వ్యవస్థ నిర్వహణను వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసి రాయలసీమకు ద్రోహం చేశారు. రాయలసీమ నాది, కడప నాది అని చెప్పే జగన్ గాలేరు, నగరి, హంద్రీ నీవా, తెలుగుగంగ ప్రాజెక్టులకు ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండా గాలికొదిలే శాడని ధ్వజమెత్తారు. 2014-19 వరకు హంద్రీనీవాలో టీడీపీ ప్రభుత్వం దాదాపు రూ.4, 182 కోట్లు ఖర్చు చేస్తే..వైసీపీ ఐదేళ్ల పాలనలో కేవలం రూ.515 కోట్లు ఖర్చు పెట్టారు. 3 వేల క్యూసెక్కుల నీరు పోవాల్సి ఉండగా కనీసం 1,500 క్యూసెక్కులు కూడా వెళ్లలేని దుస్థితికి తీసుకొచ్చాడు. రాయలసీమ దుర్భిక్ష మిషన్ అనే పేరుతో రూ.33,800 కోట్లతో భారీ ప్రాజెక్టుకు టెండర్లు పిలిచి ప్రారంభించకుండా హడావుడి చేశాడు. కడప జిల్లాలో రూ.12వేల కోట్లతో జీఓలు ఇచ్చి ఒక్క పని కూడా మొదలుపెట్టలేదు అంటే జగన్ ఎంత చేతకాని వాడో రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకోవాలి. పోలవరం ప్రాజెక్టు పనులు టీడీపీ ప్రభుత్వం 75శాతం పూర్తిచేస్తే వైసీపీ పాలనలో ఒక్క శాతం కూడా పనులు ముందుకు కదల్లేదు. పోలవరం పూర్తయితే రాయలసీమ సస్యశ్యామలం అవుతుంది. కృష్ణా డెల్టాకు వచ్చే నీరు శ్రీశైలం నుంచి రాయలసీమకు నీరు వస్తే రాయలసీమ సంతోషంగా ఉంటుంది. వైసీపీ ఐదేళ్ల పాలనలో పోలవరం డయాఫ్రం వాల్‌ను దెబ్బతీశారు.నేడు మరోసారి డయాఫ్రం వాల్‌ను కట్టాల్సిన పరిస్థితికి జగన్ తెచ్చాడు.



### రివర్స్ టెండరింగ్‌తో మోసం

వైసీపీ పాలనలో సాగునీటి ప్రాజెక్టులను రివర్స్ టెండరింగ్ పేరుతో తన అనుయా యులకు టెండర్లు కట్టబెట్టారు. కాంట్రాక్టర్లకు బిల్లులు కూడా చెల్లించలేని పరిస్థితి నెలకొం ది. టీడీపీ హయాంలో కుప్పం బ్రాంచ్ కెనాల్ ద్వారా కుప్పంకు నీరు తీసుకురావాలని పుంగనూరు బ్రాంచ్ కెనాల్ ద్వారా నీటి కోసం చంద్రబాబు రూ.475కోట్లు మంజూరుచేసి ఖర్చుచేస్తే జగన్ కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులు నిలిపేసి కక్ష సాధించాడు. 2024 ఎన్నికల సమయంలో కుప్పం బ్రాంచ్ కెనాల్‌లో తాత్కాలిక గేట్లు పెట్టి మోటార్లతో నీళ్లు పెట్టి కుప్పం రైతులను జగన్ మోసం చేశాడని ధ్వజమెత్తారు. కడప జిల్లాలో అన్నమయ్య ప్రాజెక్టు జగన్ అసమర్థతతో కొట్టుకుపోయింది. ఈ ప్రాజెక్టు పునరుద్ధరణకు జగన్ కనీసం టెండర్లు కూడా పిలిచిన పరిస్థితి లేదు. అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయిన సమయంలో చనిపోయిన వారి కుటుంబాలను కూడా జగన్ పరామర్శించిన దాఖలాలు లేవు. బాధిత కుటుంబాలను కూడా ఆదుకోలేదు. చంద్రబాబు ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ అన్నమయ్య డ్యామ్ ప్రాజెక్టు బాధితులను ఆదుకున్నారు. నారా భువనేశ్వరి ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా మృతుల కుటుంబాలకు లక్ష రూపాయల చొప్పున ఇచ్చి మానవత్వాన్ని చాటుకున్నారని ప్రశంసించారు.

### ప్రతి నీటిబొట్టును ఒడిసిపట్టి ప్రాజెక్టులను నింపుతున్నారు

కడప జిల్లాలో అన్నమయ్య, గాలివీడు మండలంలోని వెలిగల్లు ప్రాజెక్టు కాలువలు ప్రారంభం కాలేదు. జెర్రికోన, అడవికోన, శ్రీనివాసపురం రిజర్వాయర్, రాయల సీమలోని గాలేరు నగరి, హంద్రీనీవా పనులను జగన్ గాలికొదిలేశాడు. వీటిని పూర్తిచేయడం కోసం చంద్రబాబు కేంద్రాన్ని ఒప్పించేందుకు నిరంతరం శ్రమిస్తున్నారు. ఊహించని రీతిలో వరదలు వస్తే 10 రోజుల పాటు కంటి మీద కునుకు లేకుండా కాపాడుకున్న ఘనత చంద్రబాబుది.నష్టపోయిన వారికి పరిహారం ఇచ్చి ఆదుకుంటున్నారు. వరద నీటితో ప్రాజెక్టులను నింపి ప్రతినీటి బొట్టును ఒడిసి పట్టిన సమర్థవంతమైన నాయకుడు చంద్రబాబు. గండికోట ప్రాజెక్టు, చిత్రావతి, పైడిపాలెం రిజర్వాయర్లను వరద నీటితో నింపారు. గండికోట రిజర్వాయర్ 27 టీఎంసీల సామర్థ్యం ఉంటే 26టీఎంసీలతో మొట్టమొదటిసారి నింపిన ఘనత చంద్రబాబు, కూటమి ప్రభుత్వానిదని ప్రశంసించారు. బ్రహ్మంసాగర్ ప్రాజెక్టు 17 టీఎంసీలకు 10 టీఎంసీలతో నిండుగా ఉంది. రాయలసీమలోని కర్నూలు, అనంతపురం జిల్లాల్లోని ప్రాజెక్టులకు నీరు పుష్కలంగా అందుతోంది. ఈ ఏడాది రైతుల కళ్లల్లో ఆనందం కనబడుతోంది. చెరువుల్లోనూ నీటిని నింపి ఖరీఫ్, రబీకి పుష్కలంగా నీరు అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదని పేర్కొన్నారు. రాయలసీమలో వర్షపు నీటితో పండుగ వాతావర ణం కనబడుతోంది. జగన్ పాలనలో వర్షపు నీరు వస్తే ప్రాజెక్టులు కొట్టుకుపోయేలా చేస్తే... కూటమి ప్రభుత్వం ప్రాజెక్టులను సమర్థవంతంగా నింపి ప్రజలకు నీటిని అందుబాటులోకి తెస్తున్నారు. పులివెందులలో పైడిపాలెం, చిత్రవతి ప్రాజెక్టులు నేడు నిండుకుండల్లా ఉన్నా యి. వైసీపీ పాలనలో చుక్క నీటిని కూడా తీసుకొచ్చిన పరిస్థితి లేదు. రాయలసీమ రైతుల్లో 100 రోజుల్లోనే ధైర్యాన్ని నింపిన ఘనత కూటమి ప్రభుత్వానిది. నీటిపారుదల వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించిన ఘనత చంద్రబాబుదేనన్న విషయాన్ని రాష్ట్ర ప్రజలు గమనించాలని కోరారు.

# వైఎస్ కుటుంబం వందేళ్ల క్రితమే క్రైస్తవ మతం తీసుకుంది

- అప్పటి నుంచి వాళ్లు క్రీస్తునే నమ్ముతున్నారు
- జగన్ పెళ్లి కూడా క్రైస్తవ సాంప్రదాయం ప్రకారమే జరిగింది
- వైఎస్ సమాధి వద్ద శిలువ ఉంటుంది
- తిరుమల డిక్లరేషన్‌పై జగన్ సంతకం చేయాల్సిందే
- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకట రమణారెడ్డి స్పష్టీకరణ



నెల్లూరు (చైతన్యరథం): వైసీపీ అధినేత జగన్.. ఒక హాఫ్ టికెట్.. ఆయన హిందువా.. లేక క్రిస్టియనా అని అని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి ప్రశ్నించారు. నెల్లూరులో శుక్రవారం విలేకరులతో ఆనం మాట్లాడుతూ జగన్ ముత్తాత వెంకటరెడ్డి వందేళ్ల క్రితం 1925లోనే క్రైస్తవ మతం తీసుకున్నారని చెప్పారు. ఆనాటి నుంచి ఇప్పటి వరకు ఆ కుటుంబం ఏసుక్రీస్తునే నమ్ముతోందని తెలిపారు. జగన్ తల్లి విజయమ్మ, భార్య భారతి, సోదరి షర్మిల అందరూ క్రైస్తవులేనని చెప్పారు.

జగన్ పెళ్లి క్రైస్తవ సాంప్రదాయం ప్రకారమే జరిగిందని వెంకటరమణారెడ్డి తెలిపారు. జగన్ తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి, భారతి తండ్రి గంగిరెడ్డి అంత్యక్రియలు క్రైస్తవ సాంప్రదాయం ప్రకారమే జరిగాయని చెప్పారు. వైఎస్ సమాధి వద్ద శిలువ కూడా ఉంటుందని అన్నారు. జగన్ క్రిస్టియన్ కాకపోతే అక్కడున్న శిలువను తొలగించాలని డిమాండ్ చేశారు. క్రైస్తవులను కూడా జగన్ మోసం చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో సీబీఐకి ఇచ్చిన అఫిడవిట్‌లో జగన్ తనను క్రిస్టియన్‌గానే చెప్పుకున్నాడని తెలిపారు.

జగన్ ఏదో ఒక మతంలో మాత్రమే ఉండాలని ఆనం అన్నారు. జగన్ హిందువయితే... తల్లి, భార్య, కూతుళ్లతో కలిసి తిరుమలకు రావాలని... స్వామివారికి జగన్ తలనీలాలు సమర్పించాలన్నారు. జగన్ కుటుంబమంతా దొంగలేనని అన్నారు. సోనియాగాంధీ, అబ్దుల్ కలాం వంటి గొప్ప వాళ్లు తిరుమలకు వచ్చినప్పుడు డిక్లరేషన్ పై సంతకాలు చేశారని... జగన్ వాళ్ల కంటే గొప్పవాడా అని ప్రశ్నించారు. తిరుమల డిక్లరేషన్‌పై జగన్ సంతకం చేయాల్సిందేనని అన్నారు.

అదే సమయంలో వైసీపీ నేతలు వైవీ సుబ్బారెడ్డి, పొన్నవోలు సుధాకర్ రెడ్డిపై ఆనం తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వైవీ సుబ్బారెడ్డి గురుస్వామా.. అని ప్రశ్నించారు. టీటీడీ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు వైవీ సుబ్బారెడ్డి.. పింక్ డైమండ్ కేసును విత్ డ్రా చేసుకోవాలనుకున్నాడని... అయితే కోర్టు అంగీకరించలేదని చెప్పారు. ఇక మాజీ ఏఏజీ పొన్నవోలు కనపర్తిపాడులో పందులు మేపేవాడని... అందుకే పంది కొవ్వు ధరలు చెపుతున్నాడని ఎద్దేవా చేశారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటు నమోదు చేయించుకోవాలి

*- పట్టభద్రులకు ఎమ్మెల్సీ అశోక్ బాబు పిలుపు*



అమరావతి(చైతన్యరథం): ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల్లో పట్టభద్రులందరూ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరుగా పేరు నమోదు చేయించుకోవాలని ఎమ్మెల్సీ పర్చూరి అశోక్ బాబు కోరారు. ఈ రెండు జిల్లాల్లోని నియోజకవర్గ పార్టీ కార్యకర్తలను పిలిపించి ఓటరు నమోదు కార్యక్రమం గురించి వివరించామన్నారు. ఈనెల 30వ తేదీ నుంచి నవంబర్ 6వ తేదీ వరకు కేంద్ర ఎన్నికల కమిషన్ వెబ్ సైట్‌లో ఓటు నమోదు చేసుకోవచ్చునన్నారు. అలాగే ఎమ్మార్వో కార్యాలయం ద్వారా కూడా ఫారం 18 దాఖలు చేసి ఓటు నమోదు చేసుకోవచ్చు. ఫారం 18లో పాస్‌పోర్ట్ ఫొటో, గెజిటెడ్ ఆఫీసర్‌చే ధృవీకరించిన డిగ్రీ సర్టిఫికెట్ నకలు, ఎపిక్ కార్డు, ఆధార్ కార్డు కూడా జతపరచాలి. ఓటరుగా నమోదు కావడానికి 2021, జూన్ లోపు డిగ్రీలో ఉత్తీర్ణత పొంది ఉండాలి. ఈ అర్హతలున్న ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల్లోని పట్టభద్రులందరూ తమ ఓటును నమోదు చేయించుకోవాలని అశోక్ బాబు కోరారు. టెన్త్, ఇంటర్, తరువాత డిగ్రీ చదివిన వారు మాత్రమే ఓటరుగా నమోదు చేయించుకునేందుకు అర్హులు. అలాగే ఇంజినీరింగ్, మెడిసిన్, సీఏ, ఇతర పీజీ డిప్లొమా పూర్తి చేసిన వారు కూడా ఓటరు నమోదుకు అర్హులు. 10వ తరగతి తరువాత దూరవిద్యలో డిగ్రీ పూర్తి చేసిన వారు అనర్హులని తెలియజేశారు.

# నూతన మద్యం పాలసీ అమలుకు సిద్ధం కావాలి

- ప్రతి షాపులోనూ తగినంత మేర నిల్వలు, సమయపాలన తప్పని సరి
- అధికారులకు, సిబ్బందికి ప్రొహిబిషన్, ఎక్సైజ్ కమిషనర్ నిషాంత్ కుమార్ ఆదేశం
- ఐఎంఎఫ్ఎల్ డిపోలు, రిటైల్ అవుట్‌లెట్ల బాధ్యులతో సమీక్ష



అమరావతి(చైతన్యరథం): అతి త్వరలో రానున్న నూతన ఎక్సైజ్ పాలసీ అమలుకు రాష్ట్ర వ్యాప్తంగా ఎక్సైజ్ శాఖ సంసిద్ధంగా ఉండాలని ఆ శాఖ కమిషనర్ నిషాంత్ కుమార్ ఆదేశించారు. ఇందుకు అవసరమైన అవసర మైన మౌలిక సదుపాయాలు, యంత్రాంగాన్ని సిద్ధం చేసుకోవాలని సూచించారు. శుక్రవారం కమిషనరేట్ నుండి ఐఎంఎల్ డిపోలు, రిటైల్ అవుట్ లెట్ల బాధ్యులతో దృశ్య, శ్రవణ విధానంలో కమిషనర్ సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతమున్న దేశీయ తయారీ విదేశీ మద్యం(ఐఎంఎఫ్ఎల్) డిపోలు, రిటైల్ అవుట్ లెట్‌ల పనితీరును ఈ సందర్భంగా మదింపు చేసారు. సమీక్షలో భాగంగా డిపోలు, ప్రభుత్వ రిటైల్ అవుట్‌లెట్‌ల్లో నిల్వలను ఎప్పటి కప్పుడు అంచనా వేయాలని నిషాంత్ కుమార్ సూచించారు. ప్రభుత్వానికి నష్టం వచ్చే విధంగా షాపులను నిర్దేశించిన సమయానికంటే ముందుగా మూసివేయటాన్ని అంగీకరించబో మని, తప్పని సరిగా సమయ పాలన పాటించా లని స్పష్టం చేసారు. ప్రతి షాపులోనూ తగినంత మేర నిల్వలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్‌లు తమ పరిధిలోని స్టేషన్‌లను తరచూ సందర్శించాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న కేసులు, ప్రస్తుతం విచారణలో ఉన్న కేసులను పరిశీలించి కార్యాలయానికి నివేదించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సబార్డినేట్ కార్యాలయాల్లో త్రైమాసిక, అర్థ-వార్షిక, వార్షిక తనిఖీలు నిర్వహించాలన్నారు. దిగువ స్థాయి సిబ్బందికి సంబంధించి అవసరమైన బదిలీలను నిర్వహించాలని నియామక అధికారులకు నిషాంత్ కుమార్ ఆదేశాలు జారీచేసారు.

పాలసీ మార్పుల నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ రిటైల్ అవుట్‌లెట్‌లు ప్రైవేట్ నిర్వహణకు మారుతున్న పరిస్థితులలో రిటైల్ అవుట్‌లెట్‌ల వద్ద ఆస్తుల భద్రతపై ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లు, పిఓఎస్ మెషీన్‌లు, నగదు భద్రతకు ఏర్పాటు చేసిన బీరువాలు, రిఫ్రిజిరేటర్లు, ఇతర పరికరాలకు సంబంధించి జాబితాలు సిద్ధం చేయాలని, ఆయా ప్రాంతాల స్టేషన్‌హౌస్ ఆఫీసర్లు ఈ విషయంలో బాధ్యత తీసుకోవాలని సూచించారు. అక్కడి ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించాలని, సమస్యాత్మకంగా గుర్తించిన ప్రాంతాల్లో అవసరమైన ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డిప్యూటీ కమిషనర్‌లు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్లు ఆయా ప్రాంతాల నుండి సమీక్షలో పాల్గొన్నారు.

# అనుమతుల్లేకుండా బహుళ అంతస్తుల భవనాలు

- వైసీపీ నేత అంబటి మురళి గ్రీన్‌గ్రేస్ అపార్ట్‌మెంట్స్ నిర్మాణం నిలిపివేయాలి
- పర్యావరణ, కాలుష్య నియంత్రణ మండలికి ఎమ్మెల్యే ధూళిపాళ్ల ఫిర్యాదు



గుంటూరు: వైసీపీ నేత అంబటి మురళి గుంటూరులో నిర్మిస్తున్న గ్రీన్ గ్రేస్ అపార్టుమెంట్ నిర్మాణానికి కాలుష్య నియంత్రణ మండలి, పర్యావరణ అనుమతులు లేవని పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఆరోపించారు. దీనిపై విజయవాడలోని పర్యావరణ, కాలుష్య నియంత్రణ మండలికి ఫిర్యాదు చేసినట్లు ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. ఆదిత్య ఇన్ఫ్రాటెక్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో నాలుగు టవర్ల ప్రాజెక్ట్ నిర్మాణానికి 2015 జులై 9న పర్యావరణ అనుమతులు తీసుకున్నారని, అయితే 2019 జులై 12న ఆ ఒప్పందం రద్దయిందన్నారు.

బజరంగ్ జూట్ మిల్లుగా ఉన్న సంస్థ పేరును ఏలూరు జూట్ మిల్లుగా మార్చుకున్నారు. అంబటి మురళీకృష్ణ డైరెక్టర్‌గా ఉన్న ఏలూరు జూట్ మిల్లు తమ పేరుపై ఈసీ బదిలీకి దరఖాస్తు చేసుకుంది. పాత ఈసీని తమ పేరుపై బదిలీకి దరఖాస్తు చేసుకున్నా అనుమతి రాలేదన్నారు. తరువాత ఏలూరు జూట్ మిల్లు ప్రతినిధులు, భజరంగ్ అర్బన్ ఇన్ ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థతో అభివృద్ధి ఒప్పందం చేసుకుని కొత్త ప్లాన్ ప్రకారం నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. పర్యావరణ, కాలుష్య నియంత్రణ మండలి అనుమతులు లేకుండా నిర్మాణాలను ప్రారంభించారు

ఆదిత్య ఇన్ఫ్రాటెక్ సమర్పించిన డిజైన్, ప్లాన్‌కు ఇప్పుడు భజరంగ్ అర్బన్ ఇన్ఫ్రా ఇచ్చిన ప్లాన్‌కు మధ్య చాలా వ్యత్యాసం ఉందన్నారు. భజరంగ్ అర్బన్ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ నిర్మిస్తున్న గ్రీన్ గ్రేస్ అపార్టుమెంట్ కోసం పర్యావరణ అనుమతులు తీసుకోలేదని స్పష్టం చేశారు. అందుకే దీనిపై విచారణ జరపాలని కాలుష్య నియంత్రణ మండలి అధికారుల్ని కోరినట్లు చెప్పారు. జాతీయ హరిత ట్రిబ్యునల్ ఉత్తర్వుల ప్రకారం భారీ బహుళ అంతస్థుల నిర్మాణాలకు పర్యావరణ అనుమతులు లేకుండా పనులు చేయడం నిబంధనలు ఉల్లంఘించిన ట్లవుతుందని వివరించారు. మోసపూరితమైన విధానంతో భజరంగ్ సంస్థ చేపట్టిన నిర్మాణాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

# శ్రీవారిని దర్శించుకోవాలంటే సాంప్రదాయాలు పాటించాల్సిందే

- సాధు పరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి



తిరుపతి: తిరుమల శ్రీవారిని దర్శించుకోవాలంటే ఎవరైనా సంప్రదాయాలు పాటించాలని సాధు పరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి స్వామీజీ అన్నారు. తిరుపతిలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్ ఏనాడైనా ఆయన సతీమణిని శ్రీవారి దర్శనానికి తీసుకొచ్చారా అని ప్రశ్నించారు. మన ఇంట్లో పూజ చేస్తేనే పక్కన భార్య ఉండేట్లు చూసుకుంటాం. హిందువుల మనోభావాలు, విశ్వాసాలను ఆయన ఏనాడూ గౌరవించలేదు. హిందుత్వానికి కష్టమొచ్చింది.. అందరం ఒక్కటై కాపాడుకోవాలి. తిరుమల క్షేత్ర ప్రాశస్త్యాన్ని వైసీపీ ప్రభుత్వం ఎప్పుడూ కాపాడలేదు. గత ఐదేళ్లలో ఎన్నో పాపాలు జరిగాయి.. ప్రక్షాళన జరగాల్సిందే. తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చినప్పుడు ఏనాడూ డిక్లరేషన్‌పై జగన్ సంతకం చేయలేదు. ఆలయాలు, పూజారులపై దాడులు జరిగినా స్పందించలేదు. ఐదేళ్లలో అనేక అఘాయిత్యాలు జరిగాయి. భయానక వాతావరణం సృష్టించారు. ఇలాంటి వాళ్లు తిరుమల క్షేత్రానికి వస్తున్నారంటే జాగ్రత్తగా ఉండాల్సిందే. సనాతన పరిరక్షణ బోర్డు ఏర్పాటు కావాలి. దీనికి రాజకీయ పక్షాలన్నీ సహకరించాలి. జగన్‌పై, వైసీపీపై మాకు వ్యక్తిగత ద్వేషం లేదు. ఆలయాల సంప్రదాయాలను గౌరవించకపోవడాన్ని తప్పు పడుతున్నాం. డిక్లరేషన్ ఇచ్చేందుకు జగన్‌కు అభ్యంతరమేంటి? గత ఐదేళ్లలో తిరుమలను వ్యాపార కేంద్రంగా మార్చారు. జగన్ రెడ్డి తన కుటుంబ సభ్యులను పాలకమండలిలో నియమించుకుని అక్రమాలు చేశారు. తిరుమలను శాంతియాగం, ప్రోక్షణతో పవిత్రం చేశారని శ్రీనివాసానంద సరస్వతి తెలిపారు.




# డాన్ బ్రాడ్‌మన్ రికార్డు బ్రేక్ చేసిన కామిందు మెండిస్

శ్రీలంక రైజింగ్ స్టార్ కామిందు మెండిస్ సంచలనాలు నమోదుచేస్తున్నాడు. టెస్టు క్రికెట్ అరంగేట్రంలో వరుసగా ఎనిమిది టెస్టుల్లో 50+ స్కోరు సాధించిన తొలి ఆటగాడిగా చరిత్ర సృష్టించిన 24 గంటల్లోపే.. మరో అరుదైన ఘనత సాధించాడు. ఈ సారి దిగ్గజ క్రికెటర్ డాన్ బ్రాడ్‌మన్ రికార్డును బద్దలుకొట్టాడు. గాలె వేదికగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో శతకంతో కదంతొక్కి మరో రికార్డు అందుకున్నాడు.

25 ఏళ్ల కామిందు మెండిస్ టెస్టుల్లో 13 ఇన్నింగ్స్‌ల్లోనే అయిదు సెంచరీలు బాదేశాడు. ఈ క్రమంలో ఇన్నింగ్స్‌ల పరంగా అత్యంత వేగంగా అయిదు శతకాలు సాధించిన మూడో ప్లేయర్‌గా దిగ్గజ ఆటగాళ్లు డాన్ బ్రాడ్‌మన్, జార్జ్ హెడ్లీలతో సమంగా నిలిచాడు. బ్రాడ్‌మన్, హెడ్లీ కూడా 13 ఇన్నింగ్స్‌ల్లోనే ఈ ఘనత అందుకున్నారు. ఈ జాబితాలో అగ్రస్థానంలో ఎవర్టన్ వీక్స్ ఉన్నాడు. ఎవర్టన్ 10 ఇన్నింగ్స్‌ల్లో అయిదు టెస్టు సెంచరీలు బాదాడు.

ఇక హెర్బర్ట్ సుట్లిఫ్, రాబర్ట్ హెవీ ఉమ్మడిగా రెండో స్థానంలో ఉన్నారు. వీరిద్దరు 12 ఇన్నింగ్స్‌ల్లో అయిదు శతకాలు సాధించారు. కాగా, ఆసియాలో అత్యంత వేగంగా ఈ ఘతన సాధించిన ఆటగాడు కామిందు మెండిస్. అంతకుముందు ఈ రికార్డు పాకిస్థాన్ ప్లేయర్ ఫవాద్ అలామ్ పేరిట ఉండేది. ఫవాద్ 22 ఇన్నింగ్స్‌ల్లో అయిదు టెస్టు సెంచరీలు బాదాడు. ఇక శ్రీలంక తరపున గతంలో అరవింద డిసిల్వా (38 ఇన్నింగ్స్‌ల్లో) ఈ రికార్డు ఉంది.

కాగా, కామిందు మెండిస్ ఈ ఏడాది అత్యధిక టెస్టు సెంచరీలు సాధించిన ఆటగాడిగా నిలిచాడు. జో రూట్ (4) రికార్డును అధిగమించాడు. ఇక టెస్టుల్లో 1000 పరుగులు వేగంగా సాధించిన ఆసియా క్రికెటర్‌గా మెండిస్ రికార్డులకెక్కాడు. ఓవరాల్‌గా 13 ఇన్నింగ్స్‌ల్లో 900ం మార్క్‌ను అందుకున్న ఏడో క్రికెటర్ మెండిస్. ఆసియాలో ఈ ఘనత వేగంగా సాధించిన రికార్డు గతంలో వినోద్ కాంబ్లే (14 ఇన్నింగ్స్‌ల్లో) పేరిట ఉంది.

కామిందు మెండిస్ గత ఎనిమిది టెస్టుల్లో 61 (ఆస్ట్రేలియాపై), 102, 164 (బంగ్లాదేశ్), 92 (బంగ్లాదేశ్), 113 (ఇంగ్లండ్), 74 (ఇంగ్లండ్), 64 (ఇంగ్లండ్), 114 (న్యూజిలాండ్), 154 (న్యూజిలాండ్)పై 50ం స్కోరు సాధించాడు.

# 60 ఏళ్ల రికార్డ్ బద్దలుకొట్టిన రోహిత్ శర్మ!



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ చరిత్ర సృష్టించాడు. బంగ్లాదేశ్‌తో కాన్పూర్ వేదికగా జరుగుతున్న రెండో టెస్ట్‌తో అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన రోహిత్ శర్మ అనూహ్యంగా ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. దాంతో 60 ఏళ్ల తర్వాత కాన్పూర్ వేదికగా ఓ టెస్ట్ మ్యాచ్‌లో టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న తొలి భారత కెప్టెన్‌గా నిలిచాడు.

1964లో మన్సూర్ అలీ ఖాన్ పటౌడీ.. కాన్పూర్ వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో చివరిసారిగా టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్నాడు. ఆ తర్వాత మరే భారత సారథి కాన్పూర్ వేదికగా టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకోలేదు. ఇన్నాళ్లకు రోహిత్ శర్మ ఆ పని చేసి చరిత్రకెక్కాడు. బంగ్లాదేశ్‌తో మ్యాచ్‌లోనూ టాస్ గెలిచిన జట్టు బ్యాటింగ్ ఎంచుకుంటుందని అంతా భావించారు. కానీ రోహిత్ శర్మ అనూహ్య నిర్ణయంతో అందరికి షాకిచ్చాడు.

గత 9 ఏళ్లలో భారత గడ్డపై ఓ టెస్ట్ మ్యాచ్‌లో టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకోవడం ఇదే తొలిసారి. 2015లో బెంగళూరు వేదికగా సౌతాఫ్రికాతో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో టీమిండియా టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. సాధారణంగా భారత్ గడ్డపై టాస్ గెలిచిన జట్లు ముందుగా బ్యాటింగ్ చేసేందుకు ఆసక్తి చూపుతాయి. స్పిన్‌కు అనుకూలంగా ఉండే వికెట్లపై నాలుగో ఇన్నింగ్స్ ఆడటం కష్టమవుతుందని ఈ పనిచేస్తాయి.

ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన బంగ్లాదేశ్.. వర్షంతో మ్యాచ్ నిలిచిపోయే సమయానికి 35 ఓవర్లలో 3 వికెట్లకు 107 పరుగులు చేసింది. క్రీజులో మోమినల్ హక్(40 నాటౌట్), ముష్పికర్ రహీమ్(6 బ్యాటింగ్) ఉన్నారు. నజ్ముల్ హొస్సేన్ షాంటో(31), షెడ్‌మన్ ఇస్లామ్(24), జకీర్ హసన్(0) దారుణంగా విఫలమయ్యారు.

భారత బౌలర్లలో ఆకాశ్ దీప్ రెండు వికెట్లు తీయగా.. రవిచంద్రన్ అశ్విన్ ఓ వికెట్ పడగొట్టాడు. శనివారం కూడా వర్షం అంతరాయం కలిగించే అవకాశం ఉంది. మ్యాచ్ ప్రారంభమైన తొలి మూడు రోజులు వర్షం కురుస్తుందని ఇప్పటికే వాతావరణ శాఖ హెచ్చరించింది. భారత్ తుది జట్టులో ఎలాంటి మార్పులు లేకుండా విన్నింగ్ కాంబినేషన్‌ను కొనసాగించింది.

# రిటైర్మెంట్ ప్రకటించిన వెస్టిండీస్ దిగ్గజ ఆల్‌రౌండర్ డ్వేన్ బ్రావో



వెస్టిండీస్ దిగ్గజ ఆల్‌రౌండర్ డ్వేన్ బ్రావో క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. సోషల్ మీడియా వేదికగా గురువారం ఈ విషయాన్ని వెల్లడించాడు. కరేబియన్ ప్రీమియర్ లీగ్‌లో ట్రింబాగో నైట్ రైడర్స్ తరపున ఆడుతున్న బ్రావోకు సెయింట్ లూసియా కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గజ్జల్లో గాయమైంది. అనంతరం ఆటకు గుడ్‌బై పలకాలని బ్రావో నిర్ణయించుకున్నాడు.

ఈ వెస్టిండీస స్టార్ 2021లోనే అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. అయితే అనంతరం ఫ్రాంచైజీ లీగుల్లో కొనసాగాడు. ఆటను కొనసాగించాలని మనస్సు చెబుతున్నప్పటికీ, శరీరం సహకరించట్లేదని ఆటకు గుడ్‌బై చెబుతున్నాని బ్రావో పేర్కొన్నాడు. వచ్చే నెలలో బ్రావోకు 41 ఏళ్లు వస్తాయి. టీ20 క్రికెట్‌లో అత్యధిక వికెట్లు సాధించిన బౌలర్ రికార్డు బ్రావో పేరిట ఉంది.

టీ20 క్రికెట్‌లో 582 మ్యాచ్‌లు ఆడిన బ్రావో 631 వికెట్లు పడగొట్టాడు. 6970 పరుగులు చేశాడు. రెండుసార్లు టీ20 ప్రపంచకప్ విజేతగా నిలిచాడు. ఫ్రాంచైజీ క్రికెట్‌లో ఐపీఎల్, కరేబియన్ ప్రీమియర్ లీగ్, పాకిస్థాన్, బంగ్లాదేశ్ లీగ్‌ల్లోనూ విజేతగా సత్తాచాటాడు. సీపీఎల్‌లో అయిదుసార్లు ట్రోఫీని అందుకోగా, అందులో మూడు సార్లు ట్రింబాగో నైట్ రైడర్స్ తరపున అందుకున్నాడు.

ఇక వెస్టిండీస్ తరఫున బ్రావో 40 టెస్టులు, 164 వన్డేలు, 91 టీ20లు ఆడాడు. టెస్టుల్లో 2200 పరుగులు, 86 వికెట్లు తీశాడు. వన్డేల్లో 2968 పరుగులు, 199 వికెట్లు, పొట్టి ఫార్మాట్‌లో 1255 పరుగులు, 78 వికెట్లు సాధించాడు. చెన్నై సూపర్ కింగ్స్‌కు బ్రావో బౌలింగ్ కన్సల్టెంట్‌గా సేవలందిస్తున్నాడు.

"21 ఏళ్లగా ప్రొఫెషనల్ క్రికెట్ ఆడాను. ఎత్తుపల్లాలు చూశాను. ప్రతిసారి 100 శాతం సామర్థ్యాన్ని ఇవ్వడానికి ప్రయత్నించాను. మీతో అనుబంధాన్ని కొనసాగాలని ఉంది. కానీ వాస్తవికతను కూడా అర్థం చేసుకోవాలి. మనస్సు ఆటను కొనసాగమని చెబుతున్నా, గాయాల కారణంగా శరీరం సహకరించట్లేదు. ఛాంపియన్ వీడ్కోలు పలికాడు.

# భారత్-బంగ్లా రెండో టెస్ట్.. వర్షంతో తీవ్ర అంతరాయం



కాన్పూర్ వేదికగా జరుగుతున్న భారత్ బంగ్లాదేశ్ రెండో టెస్టు మ్యాచు వరుణుడు తొలిరోజు తీవ్ర అంతరాయం కలిగించాడు. మైదానం చిత్తడిగా ఉండటంతో మ్యాచ్ దాదాపు గంట ఆలస్యంగా ప్రారంభమైంది. లంచ్ విరామం తర్వాత కొంతసేపు మ్యాచ్ జరగ్గా.. మళ్లీ వర్షం వచ్చింది. ఎంతకీ తగ్గకపోవడంతో తొలి రోజు ఆటను ముగిస్తున్నట్లు ప్రకటించారు. మొదటి రోజు కేవలం 35 ఓవర్ల ఆట మాత్రమే జరిగింది. ప్రస్తుతం బంగ్లా స్కోరు. మూడు వికెట్ల నష్టానికి 107 పరుగులుగా ఉంది.

కాన్పూర్‌లో నిన్న రాత్రి నుంచి వర్షం కురుస్తుండటంతో మైదానం చిత్తడిగా మారింది. దీంతో షెడ్యూల్ ప్రకారం ఉదయం 9 గంటలకు వేయాల్సిన టాస్ను 10గంటలకు వేశారు. ఉదయం 10.30 గంటలకు మ్యాచ్ ప్రారంభమైంది. నెమ్మదిగా ఇన్నింగ్స్‌ను ఆరంభించిన బంగ్లా జట్టును యువ బౌలర్ ఆకాశ్ దీప్ బోల్తా కొట్టించాడు. ఓపెనర్లు షద్మాన్ ఇస్లామ్ (24), జకీర్ హసన్ (0)ను ఔట్ చేశాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన కెప్టెన్ నజ్ముల్ శాంటో, మొమినల్ హక్ ఇన్నింగ్స్‌ను నిలబెట్టే ప్రయత్నం చేశారు. లంచ్ విరామానికి బంగ్లా స్కోరు 74/2గా ఉంది. ఆటగాళ్లు లంచ్ బ్రేక్‌కు వెళ్లే సమయంలో మళ్ళీ చినుకులు ప్రారంభమ య్యాయి. దీంతో పిచ్‌తోపాటు మైదానాన్ని గ్రౌండ్ సిబ్బంది కవర్లతో కప్పేశారు. వర్షం ఆగిపోవడంతో 15 నిమిషాలు ఆలస్యంగా రెండో సెషన్ ప్రారంభమైంది. 29వ ఓవర్లో అశ్విన్ బౌలింగ్‌కు కెప్టెన్ శాంటో ఎల్బీగా దొరికిపోయాడు. గంట తర్వాత మళ్లీ వర్షం అందుకోవడంతో ఆటను నిలిపివేయాల్సి వచ్చింది. మ్యాచ్ను కొనసాగించే పరిస్థితి లేకపోవడంతో తొలి రోజు ఆటను ముగిస్తున్నట్లు అంపైర్లు ప్రకటించారు. ప్రస్తుతం క్రీజులో ముష్పికర్ రహీమ్ (6), మొమినల్ హక్ (40బి) ఉన్నారు. భారత బౌలర్లలో ఆకాశ్ దీప్ రెండు వికెట్లు పడగొట్టగా.. అశ్విన్ ఒక వికెట్ తీశాడు.

## కుంబ్లేను దాటిన అశ్విన్

ఇదిలా ఉండగా.. ఈ మ్యాచ్‌లో సీనియర్ స్పిన్నర్ అశ్విన్ సరికొత్త రికార్డు సాధించాడు. ఆసియాలో అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్గా నిలిచాడు. ఇప్పటివరకు మాజీ ఆటగాడు అనిల్ కుంబ్లే (419 వికెట్లు) పేరు మీద ఉన్న ఈ రికార్డును అధిగమించాడు. తాజాగా బంగ్లా కెప్టెన్ శాంటో వికెట్‌తో కలిపి ఆసియా పిచ్లపై అశ్విన్ 420 వికెట్లు పడగొట్టాడు. మొత్తంగా ఆసియాలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో రెండో స్థానంలో ఉన్నాడు. అతడి కంటే ముందు శ్రీలంక మాజీ ఆటగాడు ముత్తయ్య మురళీధరన్ 612 వికెట్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.

# చరిత్ర సృష్టించిన రవీంద్ర జడేజా.. !




టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా చరిత్ర సృష్టించాడు. టెస్ట్ క్రికెట్‌లో విజయాలు సాధించిన మ్యాచ్‌ల్లో 2000 ప్లస్ పరుగులతో పాటు 200 ప్లస్ వికెట్లు తీసిన తొలి ప్లేయర్‌గా జడేజా చరిత్రకెక్కాడు. బంగ్లాదేశ్‌తో జరుగుతున్న రెండు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా జడేజా ఈ ఫీట్ సాధించాడు. చెన్నై వేదికగా జరిగిన తొలి టెస్ట్‌లో జడేజా హాఫ్ సెంచరీతో పాటు రెడు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 5 వికెట్లు పడగొట్టాడు.

ఈ మ్యాచ్‌లో టీమిండియా 280 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. దాంతో జడేజా 147 ఏళ్ల టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే ఎవరికి సాధ్యం కానీ రికార్డ్‌ను అందుకున్నాడు. భారత్ గెలిచిన టెస్ట్‌ల్లో జడేజా ఇప్పటి వరకు 2003 పరుగులు చేశాడు. బౌలింగ్‌లో 218 వికెట్లు పడగొట్టాడు. తద్వారా టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే విజయాలు సాధించిన మ్యాచ్‌ల్లో 200 ప్లస్ వికెట్లతో పాటు 2000 ప్లస్ రన్స్ చేసిన తొలి క్రికెటర్‌గా గుర్తింపు పొందాడు.

రవీంద్ర జడేజా తర్వాత టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ రవిచంద్రన్ అశ్విన్ ఈ జాబితాలో కొనసాగుతున్నాడు. ప్రస్తుతం అతను భారత్ సాధించి టెస్ట్ విజయాల్లో 1943 పరుగులతో పాటు 369 వికెట్లు తీసాడు. బంగ్లాదేశ్‌తో కాన్పూర్ వేదికగా జరుగుతున్న రెండో టెస్ట్‌లో అశ్విన్ 57 పరుగులు చేసి భారత్ విజయం సాధిస్తే.. 2000 పరుగులతో పాటు 300 వికెట్లు తీసిన తొలి ప్లేయర్‌గా నిలుస్తాడు.

## జడేజా@300

ప్రస్తుతం జడేజా టెస్ట్‌ల్లో 299 వికెట్లు తీసాడు. 300 వికెట్ల మైలురాయి అందుకునేందుకు ఒక్క వికెట్ దూరంలో ఉన్నాడు. కాన్పూర్ వేదికగా జరుగుతున్న రెండో టెస్ట్‌లో జడేజా ఈ ఫీట్ సాధించనున్నాడు. తద్వారా భారత్ తరపున 300 వికెట్లు తీసిన తొలి లెఫ్టార్మ్ స్పిన్నర్‌గా చరిత్రకెక్కనున్నాడు.

తొలి టెస్ట్‌లో జడేజా అసాధారణ ప్రదర్శన కనబర్చాడు. రవిచంద్రన్ అశ్విన్‌తో కలిసి కీలక భాగస్వామ్యం నెలకొల్పిన జడేజా(86) తృటిలో శతకాన్ని చేజార్చుకున్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో 3 వికెట్లు తీసిన జడేజా.. రెండో ఇన్నింగ్స్‌లో రెండు వికెట్లు పడగొట్టాడు.

# ఐరాసలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం ఉండాల్సిందే: యూకే



ఐరాస భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వానికి భారత్ చేస్తున్న ప్రయత్నాలకు అంతర్జాతీయంగా మద్దతు లభిస్తోంది. ఈ క్రమంలో బ్రిటన్ ప్రధాని సైతం ఇదే విషయాన్ని వెల్లడించారు. భద్రతా మండలిలో మరిన్ని దేశాలు ప్రాతినిధ్యం వహించాలని ఈసందర్భంగా యూకే ప్రధాని కైర్ స్టార్మర్ పేర్కొన్నారు. న్యూయార్క్ జరిగిన ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ 79వ సెషన్‌లో ఆయన ఈ మేరకు వ్యాఖ్యానించారు.

'భారత్, బ్రెజిల్, జపాన్, జర్మనీలు శాశ్వత సభ్యదేశాలుగా భద్రతా మండలిలో స్థానం ఉండాలి. ఆఫ్రికా నుంచి రెండు దేశాలకు ప్రాతినిధ్యం కల్పించాలి. అలాగే ఎన్నికైన సభ్యులకు ఎక్కువ సీట్లు కేటాయించాలి. భద్రతా మండలిలో తగినన్ని సభ్యదేశాలు లేనంతవరకు ప్రతిపక్ష ప్రయోజనాలకు అనుగుణంగా ముందుకుసాగడం కష్టం. కాబట్టి భద్రతామండలిని మరింత పటిష్టం చేయాలి. అందులోభాగంగా శాశ్వత సభ్యత్వ దేశాల సంఖ్యను పెంచాలి' అని స్టార్మర్ పేర్కొన్నారు. ఇక, భద్రతామండలిలో భారత్ శాశ్వత సభ్యత్వానికి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయెల్ మెక్రాన్లు మద్దతు పలికారు.

ఐక్యరాజ్య సమితికి అనుబంధంగా భద్రతామండలి ఏర్పడి ఏడున్నర దశాబ్దాలు దాటింది. ప్రస్తుతం అమెరికా, రష్యా, చైనా, బ్రిటన్, ఫ్రాన్స్ శాశ్వత సభ్యదేశాలుగా ఉండగా.. మిగితావి తాత్కాలిక సభ్య దేశాలుగా రొటేషన్ పద్ధతిపై మారుతున్నాయి. ఇక, భారత్ ఎప్పటినుంచో శాశ్వత సభ్యత్వానికి పట్టుపడుతోంది. భద్రతా మండలిలోని ఐదింట నాలుగు దేశాలు భారత్కు అనుకూలంగా ఉన్నా.. ఒక్క చైనా మాత్రం మోకాలడ్డుతోంది.



## అక్టోబర్‌లో భారత్‌కు మాల్దీవుల అధ్యక్షుడు



మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు అక్టోబర్ రెండో వారంలో అధికారికంగా భారత్లో పర్యటించనున్నట్లు అక్కడి అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలపై ఆయన ప్రధాని మోదీతో చర్చించనున్నట్లుగా వెల్లడించాయి.

ఇటీవల ఇరు దేశాల మధ్య తలెత్తిన దౌత్య విభేదాల తర్వాత.. ముయిజ్జు భారత్‌కు రావడం ఇది రెండోసారి. ప్రధానిగా నరేంద్ర మోదీ మూడోసారి ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఇతర దేశాధినేతలతో పాటుగా ముయిజ్జు హాజరయ్యారు. అక్టోబర్ 7-9 తేదీల్లో ఆయన భారత పర్యటనకు రానున్నారని, 8వ తేదీన ప్రధాని మోదీ, ఇతర అధికారులతో చర్చలు జరపనున్నారని సమాచారం. ఇరుదేశాల సత్సంబంధాల బలోపేతంతో పాటు స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం, ఇతర విషయాల గురించి ప్రధాని మోదీతో చర్చించనున్నారని సంబంధింత వర్గాలు పేర్కొన్నాయి.

చైనా అనుకూలుడిగా పేరున్న ముయిజ్జు.. అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత తన మొదటి పర్యటన తుర్కియే, చైనాలో చేపట్టారు. భారత్ బలగాలు మాల్దీవులను విడిచివెళ్లిపోవాలని షరతు విధించడంతో ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. అప్పట్లో మోదీ కేంద్ర పాలిత ప్రాంతం లక్షద్వీప్‌లో పర్యటించిన సమయంలో.. కొందరు మాల్దీవుల మంత్రులు చేసిన వ్యాఖ్యలతో ఇరుదేశాల మధ్య దూరం మరింత పెరిగింది. దాంతో సోషల్ మీడియాలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. బాయ్‌కాట్ మాల్దీవ్స్ పేరిట హ్యాష్ ట్యాగ్ ట్రెండ్ అయింది. ఆ వ్యాఖ్యలతో తమ ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని మాల్దీవుల ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టింది. వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన మంత్రులపై వేటు వేసింది.

భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఆగస్టులో మాల్దీవుల పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. ముయిజ్జుతో భేటీ అయిన మంత్రి ఇరు దేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చలు జరిపినట్లు పేర్కొన్నారు.

## రష్యా-ఉక్రెయిన్ యుద్ధం.. 13 మంది చిన్నారులకు విముక్తి

సుదీర్ఘకాలంగా రష్యా-ఉక్రెయిన్ల మధ్య భీకర యుద్ధం కొనసాగుతోంది. ఈ యుద్ధం కారణంగా వేలాది మంది మృతి చెందగా.. అనేకమంది చిన్నారులు కుటుంబసభ్యులకు దూరమయ్యారు. ఈ నేపథ్యంలో కుటుంబ సభ్యులకు దూరమయిన 13మంది చిన్నారుల మార్పిడికి ఇరు దేశాలు అంగీకరించాయి. ఈ మార్పిడికి ఖతర్ మధ్యవర్తిత్వం వహిస్తుంది.

ఈ పిల్లల మార్పిడిలో ఉక్రెయిన్కు చెందిన తొమ్మిది మంది మైనర్లు ఉండగా.. ఒక మేజర్ ఉన్నారు. వీరిలో ఇద్దరు చిన్నారులు పక్షవాతంతో బాధపడుతున్నట్లు ఖతర్ అధికారులు వెల్లడించారు. రష్యాకు చెందిన నలుగురు చిన్నారులకు విముక్తి లభించనున్నట్లు తెలిపారు. యుద్ధం కారణంగా స్థానభ్రంశం చెందిన చిన్నారులను సురక్షితంగా తమ కుటుంబ సభ్యుల వద్దకు అందజేయాలనేది తమ ప్రయత్నమని ఖతర్ అధికారులు పేర్కొన్నారు.

2022 ఫిబ్రవరి మాస్కో దాడి తరువాత ఉక్రెయిన్‌కు చెందిన దాదాపు 20 వేల మంది చిన్నారులను రష్యాకు తీసుకెళ్లినట్లు ఆ దేశం తెలిపింది. అదేవిధంగా వారి ఉక్రెయిన్ గుర్తింపును తుడిచిపెట్టడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించింది. పిల్లలను బలవంతంగా రష్యాకు తీసుకెళ్లడాన్ని మాస్కో ఖండించింది.

**బైడెన్‌తో ఉక్రెయిన్ అధ్యక్షుడి భేటీ..**

మరోవైపు.. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్‌తో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ వైట్‌హౌస్‌లో భేటీ అయ్యారు. ఈ భేటీలో ప్రధానంగా రష్యాతో కొనసాగుతున్న యుద్ధానికి సంబంధించిన విజయ ప్రణాళికపై చర్చించారు.

ఇక, రష్యాకు వ్యతిరేకంగా కీవ్ చేస్తున్న పోరాటానికి 8బిలియన్ డాలర్ల సైనిక సహాయంగా అందిస్తున్నట్లు డెమోక్రాట్లు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో 5.5 బిలియన్ డాలర్లు యూఎస్ ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. యుద్ధం ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటివరకు అమెరికా 175 బిలియన్ డాలర్లను ఉక్రెయిన్ సైనిక, ఆర్థికసహాయం కింద అందించింది. ఉక్రెయిన్‌కు భద్రతా సహాయం పెరగడంతో ఈ యుద్ధంలో ఆ దేశం గెలుస్తుందని తాను భావిస్తున్నట్లు బైడెన్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## మా పోరాటం ఆగదు: ఐరాస వేదికగా నెతన్యాహు



లెబనాన్ సరిహద్దులో తమ లక్ష్యాలను సాధించే వరకు హెజ్‌బొల్లాపై పోరాటం ఆగదని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు స్పష్టం చేశారు. హెజ్ బొల్లా నుంచి రోజువారీ రాకెట్ దాడులను సహించే ప్రసక్తే లేదన్నారు. ఐరాస సర్వసభ్య సమావేశంలో ప్రసంగించిన ఆయన.. ఇప్పటికే హమాస్ సగం బలగాలను అంతం చేశామన్నారు. వారు లొంగిపోకపోతే పూర్తి విజయం సాధించే వరకు పోరాడతామన్నారు.

"90శాతం మంది హమాస్ రాకెట్లను నాశనం చేశాం. వారి సగం బలగాలను అంతం చేయడమో, బంధించడమో చేశాం. వారు లొంగిపోకపోతే పూర్తి విజయం సాధించే వరకు పోరాడతాం. మా పౌరులను సురక్షితంగా వారి నివాసాలకు తిరిగి వచ్చేలా చూసే హక్కు మాకుంది. అదే పని మేం చేస్తున్నాం. మా లక్ష్యాలను చేరేవరకు హెజ్ బొల్లాపై పోరాటం కొనసాగిస్తాం. ఏడాది కాలంగా ఈ పరిస్థితులను సహిస్తూనే వస్తున్నాం. అయినప్పటికీ.. ఇక జరిగింది చాలు అని చెప్పేందుకే ఇక్కడకు వచ్చా" అని ఐరాస వేదికగా బెంజమిన్ నెతన్యాహు పేర్కొన్నారు.

ఇరాన్‌ను బుజ్జగించడం ఆపాలి..

గతేడాది అక్టోబర్ 7న తమ దేశంపై హమాస్ మెరుపుదాడి అనంతరం ప్రతిస్పందనను నెతన్యాహు సమర్థించుకున్నారు. ఈసారి ఐరాస సమావేశాలకు రావాలనే ఉద్దేశం లేనప్పటికీ.. తమపై కొన్ని దేశాధినేతలు చేసిన అవాస్తవాలను ఖండించడానికే ఇక్కడికి వచ్చానన్నారు. ఇజ్రాయెల్ శాంతిని కోరుకుంటుదన్నారు. ఇరాన్ ఉద్దేశిస్తూ మాట్లాడుతూ.. ఒకవేళ మీరు మాపై దాడి చేస్తే ప్రతిదాడి తప్పదన్నారు. ఈ ప్రాంతంలో అనేక సమస్యలకు ఇరాన్ ముఖ్య కారణమని బెంజమిన్ నెతన్యాహు ఆరోపించారు. చాలా కాలంగా యావత్ ప్రపంచం ఇరాన్‌ను బుజ్జగిస్తూ వస్తోందని.. దానికి ముగింపు పలకాలని పిలుపునిచ్చారు.

## ఇజ్రాయెల్‌తో సంబంధాలు తెంచుకోండి: ముస్లిం దేశాలను కోరిన ఇరాన్



ప్రపంచ దేశాల నుంచి ఒత్తిడి ఉన్నా.. హమాస్‌ను సమూలంగా పెకిలించేవరకు, హెజ్‌బొల్లా విషయంలో తమ లక్ష్యాలను సాధించేవరకు దాడులు ఆగవని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ప్రకటనలు చేస్తున్నారు. ఇరాన్ మద్దతున్న ఈ గ్రూప్‌పై అటు గాజాలో, ఇటు లెబనాన్‌లో విరుచుకుపడుతున్నారు. గత కొన్ని రోజులుగా చేస్తోన్న వరుసదాడులతో హెజ్‌బొల్లా కీలక కమాండర్లను కోల్పోతోంది. రెండు వర్గాల మధ్య సంధి కుదిర్చేందుకు అమెరికా, ఫ్రాన్స్ చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. ఈ పరిణామాల నేపథ్యంలో ముస్లిం దేశాలకు ఇరాన్ ఓ విన్నపం చేసింది.

ఇరాన్ రక్షణశాఖ మంత్రి బ్రిగేడియర్ జనరల్ అజీజ్ నాసిర్జాదేహ్ మాట్లాడుతూ.. ముస్లిం దేశాలు ఇజ్రాయెల్‌తో దౌత్యపరమైన సంబంధాలు తెంచుకోవాలని కోరారు. ఆ దేశ దౌత్యవేత్తలను బహిష్కరించాలని అడిగారు. అలాగే నెతన్యాహు ప్రభుత్వంపై ఆంక్షలు విధించాలని పిలుపునిచ్చారు. ఇజ్రాయెల్ ముందు లొంగిపోవద్దని యెమెన్‌కు చెందిన హూతీ చీఫ్ అబ్దుల్ మాలిక్ కూడా హెచ్చరించారు.

ఇజ్రాయెల్, హెజ్ బొల్లా ఘర్షణను ఆపేందుకు అమెరికా, ఫ్రాన్స్, ఇతర దేశాలు చేసిన 21 రోజుల కాల్పుల విరమణ ప్రతిపాదనను గురువారం ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తిరస్కరించారు. లెబనాన్‌పై పూర్తిశక్తితో విరుచుకుపడాలని సైన్యానికి ఆదేశాలు జారీ చేశారు. "ఇజ్రాయెల్ విధానం సుస్పష్టం. మేం మా లక్ష్యాలను సాధించేవరకు దాడులు ఆపం. హెజ్‌బొల్లా దాడుల కారణంగా ఉత్తర ఇజ్రాయెల్‌ను ఖాళీ చేసిన పౌరులు తమ నివాసాలకు తిరిగి వెళ్లడం మాకు కీలకం" అని నెతన్యాహు తెలిపారు. హెజ్ బొల్లా ఆయుధాలను దాచిన బెకా లోయనూ ధ్వంసం చేస్తామని ఇప్పటికే ప్రకటించారు. తాజా దాడిలో హెజ్‌బొల్లాకు చెందిన డ్రోన్ యూనిట్ కమాండర్ ప్రాణాలు కోల్పోయారు.

# జపాన్ ప్రధానిగా మాజీ రక్షణ మంత్రి



జపాన్ ప్రధానమంత్రి ఫుమియో కిషిద వారసుడిగా మాజీ రక్షణమంత్రి షిగెరు ఇషిబా ఎన్నికయ్యారు. శుక్రవారం జరిగిన అధికార లిబరల్ డెమోక్రటిక్ పార్టీ (ఎల్డీపీ) అధ్యక్ష ఎన్నికల్లో ఆయన విజయం సాధించారు. దీంతో వచ్చేవారం ఇషిబా దేశ 102వ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నారు.

ఎల్డీపీ పార్టీ అధ్యక్షుడిగా 2021లో కిషిద ఎన్నికైన సంగతి తెలిసిందే. ఆయన మూడేళ్ల పదవీకాలం ఈ సెప్టెంబరుతో ముగుస్తుంది. దీంతో పార్టీకి అధ్యక్ష ఎన్నికలు నిర్వహించారు.. అవినీతి ఆరోపణల దృష్ట్యా కిషిద ఈ ఎన్నికలకు దూరంగా ఉన్నారు. ఈ క్రమంలోనే పార్టీ అధినాయకత్వ పదవికి 9 మంది పోటీపడ్డారు. వీరిలో ఇద్దరు మహిళలు కూడా ఉన్నారు. ఎల్డీపీ పార్లమెంట్ సభ్యులతో పాటు దాదాపు 10లక్షల మంది పార్టీ సభ్యులు ఈ ఎన్నికల్లో పాల్గొని ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనంతరం కౌంటింగ్ చేపట్టి ఇషిబా విజయం సాధించినట్లు ప్రకటించారు.

ప్రస్తుత ప్రధాని కిషిద, ఆయన మంత్రివర్గం అక్టోబరు 1న రాజీనామా చేయనుంది. అనంతరం ఇషిబా నేతృత్వంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకానుంది. తదుపరి ప్రధానిగా ఆయన ప్రమాణస్వీకారం చేయనున్నారు. వచ్చే ఏడాది జపాన్‌లో సాధారణ ఎన్నికలు జరగనున్న వేళ ఈ పరిణామాలు ఆసక్తికరంగా మారాయి.

ప్రస్తుత ప్రధాని కిషి.. పార్టీ కార్యక్రమాలకు టికెట్లు విక్రయించి రాజకీయ నిధులను సేకరించి కుంభకోణానికి పాల్పడ్డారని, ఇందులో 80కుపైగా ఎల్డీపీ చట్టసభ సభ్యుల భాగస్వామ్యం ఉందంటూ గతంలో విమర్శలు వెల్లువెత్తాయి. ఈ పరిణామాలతో పార్టీలో, ప్రజల్లో ఆయన మద్దతు పడిపోతూ వస్తోంది. దీంతో కిషిద తన కేబినెట్లో పలువురు మంత్రులను, పార్టీ కార్యనిర్వాహక సభ్యులను పదవుల్లోంచి తొలగించారు. ఆపై రాజకీయ నిధుల నియంత్రణ చట్టాన్ని కఠినతరం చేస్తూ కొత్త చట్టాన్ని తీసుకొచ్చారు. అయినా కిషిదకు ప్రజాదరణ తగ్గిపోవడంతో ఈ ఏడాది ప్రారంభంలో జరిగిన స్థానిక ఎన్నికల్లో పార్టీ పరాజయం పాలైంది. దీంతో వచ్చే సాధారణ ఎన్నికల్లో కొత్త వ్యక్తులను బరిలో దింపే అవసరం ఎంతో ఉందని ఎల్డీపీ సభ్యులు ఆయనను కోరినట్లు సమాచారం.

**ఎవరీ ఇషిబా..**

67 ఏళ్ల ఇషిబా కెరీర్ ఆరంభంలో బ్యాంకింగ్ రంగంలో పనిచేశారు. తన 29 ఏళ్ల వయసులో 1986లో తొలిసారిగా పార్లమెంట్లో అడుగుపెట్టారు. ప్రభుత్వ విధానాలను బహిరంగంగా వ్యతిరేకిస్తూ తరచూ వార్తల్లో నిలిచేవారు. ఈ క్రమంలో కిషిద ప్రభుత్వంలో ఆయనను పక్కనబెట్టారు. గత ఎల్డీపీ ప్రభుత్వంలో రక్షణశాఖ మంత్రిగా పనిచేశారు. పార్టీ అధ్యక్ష పదవికి ఆయన పోటీపడటం ఇది ఐదోసారి.